విశాఖపట్టణం
శనివారం 17 అక్టోబర్ 2026

For a pure tomorrow..

జయ జయహే

epaper.jayajayahey.com సంపుటి: 9 సంచిక: 246 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

## వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల తొలి జాబితా

ఏడుగురు మేయర్ అభ్యర్థులు ప్రకటన

20 మున్సిపాలిటీలకు కూడా ప్రకటన



7

# సీమలో రణరంగం..!



### అధికార, విపక్షాల మధ్య రాళ్ల దాడులు

### వైఎస్సార్ సీపీ ఆఫీసుకు నిప్పు

### ఎంపీ మిథున్ రెడ్డి కాన్వాయ్ పై దాడి

### 10 వాహనాలు అగ్నికి అహుతి

(పుంగనూరు, జయజయహే)

పురపాలక ఎన్నికల నామినేషన్ల వేళ రాష్ట్రంలో రాజకీయ ఉద్రిక్తతలు పరాకాష్టకు చేరాయి. రాయచోటి, పుంగనూరు నియోజకవర్గాల్లో చోటుచేసుకున్న సంఘటనలతో స్థానికంగా భయాందోళనలు నెలకొన్నాయి. అధికార తెలుగుదేశం పార్టీ, ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వర్గాల మధ్య ఏర్పడిన ఘర్షణలు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. ఒకవైపు పార్టీ కార్యాలయానికి నిప్పు పెట్టడం, మరోవైపు లోక్‌సభ సభ్యుడి వాహనంపై దాడి జరగడం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర కలకలం రేపింది. అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో పరిస్థితి ఒక్కసారిగా అదుపు తప్పింది. వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకుని ప్రత్యర్థులు తీవ్ర దాడులకు పాల్పడ్డారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. నామినేషన్ల నేపథ్యంలో వైసీపీ కార్యాలయంపై కొందరు దుండగులు దాడి చేసి నిప్పు పెట్టారు. ఈ అగ్నిప్రమాదంలో భవన ప్రాంగణంలో నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు, కార్లతో సహా సుమారు 10 వాహనాలు అగ్నికి ఆహుతయ్యాయి. దాడి జరిగిన సమయంలో మాజీ ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి భవనం లోపలే ఉన్నట్లు సమాచారం. ప్రమాదాన్ని గ్రహించిన అనుచరులు, భద్రతా సిబ్బంది ఆయనను సురక్షితంగా బయటకు తరలించడంతో ప్రమాదం తప్పింది. సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసేందుకు శ్రమించారు. ఈ దాడికి టీడీపీ శ్రేణులే కారణమని వైఎస్సార్‌సీపీ నేతలు తీవ్రంగా ..మిగతా 2లో



# బిగ్ ప్లాన్..!

### మళ్లీ పార్లమెంట్ స్పెషల్ సెషన్

### మహిళా రిజర్వేషన్, డిలిమిటేషన్ బిల్లులకు వ్యూహం

### సంఖ్యాబలంపై పూర్తి ధీమా

### ఏప్రిల్ లో ఊహించని విధంగా ఎదురుదెబ్బ

### మారిన రాజకీయ సమీకరణాలతో తాజాగా ఎత్తులు

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోదీ ప్రభుత్వం కీలకమైన రాజ్యాంగ సవరణ బిల్లులపై ముమ్మర కసరత్తు ప్రారంభించింది. లోక్‌సభ, రాష్ట్రాల శాసనసభల్లో మహిళా రిజర్వేషన్ల అమలుతో పాటు నియోజకవర్గాల పునర్విభజనకు (డీలిమిటేష) సంబంధించిన బిల్లులను ఆమోదింపజేసుకునేందుకు ఈ నెల చివర్లో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించే దిశగా కేంద్రం అడుగులు వేస్తోందని తెలుస్తోంది. సభలో బిల్లు ఆమోదానికి అవసరమైన సంఖ్యా బలంపై అధికార పక్షం ధీమాగా ఉన్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఎస్ఐఆర్, .మిగతా 2లో

# విహారంలో విషాదం..!

### నీట మునిగి ఐదుగురు మహిళలు మృతి

### శ్రీ సత్యసాయి జిల్లా గొల్లపల్లి జలాశయంలో ఘటన

### సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి

(శ్రీసత్యసాయి జిల్లా - జయజయహే)

శ్రీ సత్యసాయి జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. పెనుకొండ మండలం పరిధిలోని గొల్లపల్లి జలాశయంలో ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయి ఐదుగురు మహిళలు దారుణంగా ప్రాణాలు కోల్పోయారు. ఈ హృదయవిదారక ఘటన స్థానికంగా తీవ్ర శోకాన్ని నింపింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..... దర్గాపేటకు చెందిన గాయత్రి (50), ఆమె కుమార్తె అశ్విని, వారి ఇరుగుపొరుగు స్నేహితులు పుష్ప, హసీనా, మహిన్‌తో కలిసి .మిగతా 2లో



## సాయికృష్ణ హత్య కేసు సీబీఐకి

2



సాధ్యమైనంత త్వరగా విచారణ జరపాలి

వారంలోగా రికార్డులు అప్పగించండి

మృతుడి తల్లికి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలి



## అభిజీత్ దిప్కే అరెస్టు

### సెంట్రల్ పార్కు వద్ద అదుపులోకి

### నిరసనలకు జంతర్ మంతర్ డీనోటిఫై ఆందోళన

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

దేశ రాజధాని ఢిల్లీలోని కన్నాట్ ప్లేస్ వేదికగా తలపెట్టిన 'లహెరా దో తిరంగా' కార్యక్రమానికి బయలుదేరిన కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కేను పోలీసులు శుక్రవారం అదుపులోకి తీసుకున్నారు. అక్టోబర్ 16న సాయంత్రం 5 గంటలకు కన్నాట్ ప్లేస్‌లోని సెంట్రల్ పార్క్ వద్ద ఈ నిరసన ప్రదర్శన నిర్వహించాల్సి ఉంది. అయితే ఈ ప్రదర్శన వల్ల తీవ్ర ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతాయని, ప్రజా భద్రతతో పాటు స్థానిక వ్యాపారులు, వాహనదారులకు ఇబ్బందులు కలుగుతాయని పేర్కొంటూ కార్యక్రమాన్ని విరమించుకోవాలని ఢిల్లీ పోలీసులు అంతకుముందే దిప్కేకు స్పష్టం చేశారు. ఎన్సీపీ-ఎస్సీపీ ప్రతినిధి ..మిగతా 2లో

# వంట గదిలో ధరల మంట..!

### నిత్యావసరాల ధరలు పైపైకి... మార్కెట్ కు తగ్గిన సరఫరా

### ఎల్ నినోతో పెరిగిన డిమాండ్... సామాన్యులు విలవిల



(విజయవాడ - జయజయహే)

పండుగల వేళ పేద, మధ్యతరగతి కుటుంబాలపై ధరల భారం తీవ్రంగా పడింది. నిత్యావసర సరుకులు, కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోవడం సామాన్యుల బడ్జెట్‌ను తలకిందులు చేస్తోంది. ప్రతికూల వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావంతో పాటు వ్యాపారుల కృత్రిమ కొరత ..మిగతా 2లో

## వందశాతం స్ట్రైక్ రేట్ లక్ష్యం

### కూటమి అభ్యర్థుల కోసం ఐక్యంగా పని చేయాలి

### ట్రిబుల్ ఇంజన్ సర్కారుతో అభివృద్ధి

### స్థానిక ఎన్నికలపై ఎన్డీఏ నేతల టెలికాన్ఫరెన్స్

2



For a pure tomorrow.. జయహో

# సీమలో రణరంగం..!

మొదటి పేజీ తరువాయి...

ఆరోపిస్తున్నారు. చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గంలో నామినేషన్ల ప్రక్రియ తీవ్ర ఉద్రిక్తతల మధ్య సాగింది. రాజంపేట లోక్‌సభ సభ్యుడు మిథున్‌రెడ్డి స్థానిక మున్సిపల్ అభ్యర్థుల నామినేషన్ల కార్యక్రమంలో పాల్గొనేందుకు పుంగనూరుకు చేరుకున్నారు. మిథున్‌రెడ్డి నామినేషన్ సెంటర్‌కు వెళ్తున్న సమయంలో ప్రత్యర్థి పార్టీకి చెందిన కార్యకర్తలు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకుని తీవ్రస్థాయిలో రాళ్ల దాడికి దిగారు. ఎంపీ వాహనంతో పాటు వెంట ఉన్న ఇతర నాయకుల వాహనాల అద్దాలు ధ్వంసమయ్యాయి. నామినేషన్ కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బారికేడ్లను నెట్టుకుంటూ కొందరు లోపలికి దూసుకెళ్లేందుకు యత్నించడంతో వాతావరణం మరింత భయాందోళనకరంగా మారింది. పరిస్థితి విషమించడంతో





వెంటనే స్పందించిన పోలీసులు ఎంపీ మిథున్‌రెడ్డిని సురక్షితంగా సమీపంలోని ఒక ప్రత్యేక భద్రతా గదిలోకి తరలించారు. ఘర్షణ పడుతున్న ఇరువర్గాలను చెదరగొట్టడానికి, పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపారు. రాయచోటి, పుంగనూరు ప్రాంతాల్లో తలెత్తిన ఘర్షణల నేపథ్యంలో మున్సిపల్ ఎన్నికల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీలు రంగంలోకి దిగి పరిస్థితిని స్వయంగా సమీక్షిస్తున్నారు. రాయచోటి, పుంగనూరు పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ విధిస్తున్నట్లు పోలీసులు ప్రకటించారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం దళాలను భారీగా మోహరించారు. రాళ్ల దాడి, ఆస్తుల ధ్వంసానికి బాధ్యులైన వారిపై వీడియోగ్రఫీ ఆధారంగా కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఉన్నతాధికారులు హెచ్చరించారు.

## వంట గదిలో ధరల మంట..!

మొదటి పేజీ తరువాయి...

వల్ల తెలంగాణ వ్యాప్తంగా ధరల పైపైకి వెళ్తున్నాయి.. పండుగ వేళ కొత్త బట్టల కొనుగోలు కంటే కూడా రోజువారీ నిత్యావసరాల ఖర్చులే ప్రజలకు పెద్ద సవాలుగా మారాయి. ఎల్‌నినో ఎఫెక్ట్‌తో వర్షాభావ పరిస్థితులు తలెత్తడంతో సన్న బియ్యం ధరలు ఊహించని రీతిలో పెరిగిపోతున్నాయి. మార్కెట్‌లో డిమాండ్‌కు తగినంత సరఫరా లేకపోవడంతో సన్నబియ్యం కిలో రూ.100కు చేరువవుతోంది. భవిష్యత్తులో పంట దిగుబడి తగ్గుతుందనే ముందస్తు నెపంతో కొంతమంది రైస్ మిల్లర్లు, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి రేట్లు పెంచుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జైశ్రీరామ్ క్వింటాలు ధర ఏకంగా రూ.8500 నుంచి రూ.9000 మధ్య కొన్ని ప్రాంతాల్లో అమ్ముతున్నారు. ఇక హెచ్‌ఎంటీ క్వింటాలు రూ.7,000 నుంచి రూ.8,000 వరకు విక్రయిస్తున్నారు. బీపీటీ క్వింటాలు రూ.6,500 నుంచి రూ.7,000 మధ్య పలుకుతున్నాయి. ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని భావించి జనాలు ముందుగానే బియ్యాన్ని కొనుగోలు చేసి నిల్వ




చేసుకునేందుకు చూస్తున్నారు. ఈ కారణంతో కూడా ధరలు పెరుగుతున్నాయి. సెలవుల సందర్భంగా ఉద్యోగులు, విద్యార్థులు సొంతూర్లకు చేరుకోవడంతో ఇళ్లలో నిత్యావసరాల వాడకం పెరిగింది. అయితే దుకాణాల్లో సరుకుల ధరలు చూసి సామాన్యులు షాక్‌కు గురవుతున్నారు. నిత్యం వాడే పప్పు ధాన్యాలు, నూనెలు, సబ్బుల ధరలు కూడా పెరిగాయి. నువ్వులు–రూ. 230, కందిపప్పు–రూ. 180, పల్లీలు (వేరుశెనగ)–రూ. 180, పెసరపప్పు–రూ. 140, ఉల్లిపాయలు–రూ. 70పైనే, చక్కెర–రూ. 60గా పలుకుతున్నాయి. ఉదాహరణకు సాధారణంగా ఈ సీజన్‌లో ఉల్లిపాయల వ్యాపారం జోరుగా సాగే కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో పరిస్థితి భిన్నంగా ఉంది. ఎల్ నినో పరిస్థితుల కారణంగా సాగు, ఉత్పత్తి తగ్గడంతో ఉల్లిపాయల రాక తీవ్రంగా తగ్గిపోయింది. వర్షాభావ పరిస్థితులు, విపరీతమైన ఎల్ నినో ప్రతికూల వాతావరణ ప్రభావం వల్ల పంటల సాగు తగ్గడం, ఫలితంగా ఉత్పత్తి దారుణంగా పడిపోవడమే దీనికి ప్రధాన కారణం. దీంతో ఉల్లిధర పైపైకి వెళ్తోంది. దీనికి తోడు ఇతర కూరగాయల ధరలు కూడా కిలో రూ.100కు చేరుకుంటున్నాయి. ఏ కూరగాయ ముట్టుకున్న షాక్ తగిలే ధరలు చెబుతున్నారు వ్యాపారులు. కొన్ని కూరగాయలు పావుకిలో తీసుకుంటే.. రూ.20కి తగ్గించి అమ్మడం లేదు. అరకిలో అయితే రూ.30 నుంచి 35 తీసుకుంటున్నారు. సరకులను అక్రమ నిల్వలు నిరోధించేందుకు, బ్లాక్ మార్కెటింగ్‌ను అరికట్టేందుకు అధికారులు ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని జనాలు కోరుతున్నారు. పౌరసరఫరాల శాఖ ద్వారా నిత్యావసర సరుకులను తక్కువ ధరలకే అందుబాటులోకి తెచ్చి సబ్సిడీ ద్వారా సామాన్యులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## బిగ్ ప్లాన్..!

మొదటి పేజీ తరువాయి...

సీఈసీ జ్ఞానేష్ కుమార్ రాజీనామా డిమాండ్లతో కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు ఉధృతం చేసిన తరుణంలో ప్రత్యేక పార్లమెంట్ సెషన్ వార్తలు బయటకు రావడం సర్వత్రా చర్చనీయాంశమైంది. గత బడ్జెట్ సమావేశాల సమయంలో ఏప్రిల్ 17న లోక్‌సభలో మహిళా రిజర్వేషన్లు, డీలిమిటేషన్ అనుసంధాన రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోవడం ప్రభుత్వానికి ఎదురుదెబ్బగా పరిణమించింది. ఆ తర్వాత ఆగస్టు 13తో ముగిసిన వర్షాకాల సమావేశాలలో నీట్ పేపర్ లీకేజీ, విద్యార్థుల ఆందోళనలపై ప్రతిపక్షాలు హోరెత్తించిన నిరసనల కారణంగా ఈ బిల్లులను ముందుకు తీసుకెళ్లడం సాధ్యపడలేదు. ప్రస్తుతం వర్షాకాల సమావేశాల ముగింపు ప్రక్రియ ఇంకా పూర్తి కాకపోవడంతో, వారం రోజుల ముందస్తు నోటీసు ఇచ్చి ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసే ఆలోచనలో కేంద్రం ఉందని మీడియా నివేదికలు చెబుతున్నాయి. అక్టోబర్ 26, 27 తేదీలలో ఢిల్లీలోని 'సంవిధాన్ సదన్' వేదికగా జరగనున్న 12వ బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరమ్ సమావేశాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రత్యేక సమావేశాల తేదీలను త్వరలోనే ఖరారు చేయనున్నారని సమాచారం.

**మారిన రాజకీయ సమీకరణలు.. డీఎంకేతో కీలక చర్చలు!**

బిల్లును సభలో నెగ్గించుకోవడానికి కేంద్ర ప్రభుత్వం సరికొత్త వ్యూహాలను అమలు చేస్తోంది. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్‌తో బంధాన్ని తెంచుకుని 'ఇండియా' కూటమి నుంచి బయటకు వచ్చిన ద్రవిడ మున్నేట్ర కళగం (డీఎంకే) మద్దతును పొందేందుకు ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. లోక్‌సభలో 22 మంది ఎంపీలు ఉన్న డీఎంకే, మొదటి నుంచీ డిలిమిటేషన్ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. అయితే ప్రస్తుతం కాంగ్రెస్‌కు దూరమైన నేపథ్యంతో డీఎంకేతో చర్చలు జరిపి మద్దతు దక్కించుకోవాలని కేంద్రం చూస్తోంది. వీటితో పాటు ఇతర చిన్న ప్రాంతీయ పార్టీలను కూడా తమ వైపు తిప్పుకునేందుకు బీజేపీ రాయబారాలు నడుస్తున్నాయి.

**సంఖ్యా బలం మ్యాజిక్ ఫిగర్ ఎంత?**

రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే పార్లమెంట్‌లో హాజరై ఓటు వేసిన సభ్యుల్లో మూడింట రెండు వంతుల (2/3) ప్రత్యేక మెజారిటీ తప్పనిసరి. ప్రస్తుతం 540 మంది సభ్యుల బలం ఉన్న లోక్‌సభలో రాజ్యాంగ సవరణకు దాదాపు 360 మంది ఎంపీల మద్దతు అవసరం. ఎన్డీయే కూటమికి సాధారణ మెజారిటీ ఉన్నప్పటికీ, ఈ మ్యాజిక్ ఫిగర్ కొద్దిగా దూరంలో ఉంది. అయితే గత సమావేశాలతో పోలిస్తే కేంద్రం బలం గణనీయంగా పెరిగింది. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20 మంది ఎంపీలు, శివసేన (యుబిటి)కి చెందిన 6 మంది ఎంపీలు అధికార పక్షానికి మద్దతు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. దీనికి తోడు 8 మంది ఎంపీలు ఉన్న ఎన్సీపీ (శరద్ పవార్) వర్గం మద్దతు పట్ల కూడా ప్రభుత్వం సానుకూలంగా ఉంది. స్థానాల సంఖ్యలో 50 శాతం మేర పెంపునకు గ్యారెంటీ ఇస్తే చర్చలకు సిద్ధమని ఆ పార్టీ నాయకురాలు సుప్రియా సూలే ఇదివరకే సూచించారు.

మరోవైపు ఎస్‌ఐఆర్, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు నిరసనలు ఉధృతం చేస్తున్నప్పటికీ, సంఖ్యా బలాన్ని పక్కాగా సమీకరించుకుని చారిత్రాత్మక బిల్లులను ఆమోదింపజేసుకోవాలని కేంద్రం పట్టుదలతో ఉంది. ప్రత్యేక పార్లమెంట్ సెషన్ల నిర్వహణపై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది.



## అభిజీత్ దిప్కే అరెస్టు

మొదటి పేజీ తరువాయి...

అనీష్ గవాండే నివాసం నుంచి బయటకు వస్తున్న సమయంలో దీప్కేను పోలీసులు అడ్డుకున్నారు. "కన్నాట్ ప్లేస్ ప్రాంతంలో సెక్షన్ 163 (గతంలో సెక్షన్ 144) అమల్లో ఉంది. అందుకే మిమ్మల్ని ముందస్తుగా అదుపులోకి తీసుకుంటున్నాం" అని పోలీస్ అధికారి ఒకరు దిప్కేకు స్పష్టం చేసిన దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. అయితే పోలీసుల చర్యను దిప్కే తీవ్రంగా ఖండించారు. తాను ఏ చట్టాన్ని ఉల్లంఘించలేదని, ఒకవేళ కన్నాట్ ప్లేస్‌లో అనుమతి లేకపోతే నిరసన తెలపడానికి ప్రత్యామ్నాయ వేదికను చూపించాలని అధికారులతో వాగ్వాదానికి దిగారు. కేంద్ర ప్రభుత్వం జంతర్ మంతర్ నిరసన వేదికను డీనోటిఫై చేయడాన్ని నిరసిస్తూ, జంతర్ మంతర్ వద్ద ఏర్పాటు చేసిన బారికేడ్లను బద్దలు కొట్టారనే ఆరోపణలపై సీజేపీ నేతలు సౌరవ్ దాస్, అశుతోష్ రాంకాలపై కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం వారు జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. వారి ముందస్తు విడుదలను డిమాండ్ చేస్తూనే ఈ 'లహెరా దో తిరంగా' కార్యక్రమానికి సీజేపీ పిలుపునిచ్చింది. దేశంలో ఇటీవల జరిగిన ఎన్నికల నిర్వహణ, ఓటర్ల జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భారీగా అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని సీజేపీతో పాటు పలు ప్రతిపక్షాలు సుదీర్ఘంగా డిమాండ్ చేస్తున్నాయి. ఈ వివాదమే తాజాగా ఢిల్లీలో పోలీసుల ముందస్తు అరెస్టులకు, తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది.

## విహారంలో విషాదం..!

మొదటి పేజీ తరువాయి...

శుక్రవారం సరదాగా గొల్లపల్లి జలాశయాన్ని చూడటానికి వెళ్లారు. మధ్యాహ్నం వేళ డ్యామ్ వద్ద అందరూ కలిసి భోజనాలు పూర్తి చేసుకున్నారు. అనంతరం సరదాగా గడిపేందుకు జలాశయం నీటిలోకి దిగారు. అయితే నీటి లోతును సరిగ్గా అంచనా వేయలేకపోవడంతో ఒక్కసారిగా లోతుల్లోకి జారిపోయి మునిగిపోయారు. విషయం తెలుసుకున్న స్థానికులు, కుటుంబ సభ్యులు వెంటనే హుటాహుటిన అక్కడికి చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. నీటిలో నుంచి ఐదుగురి మృతదేహాలను ఒడ్డుకు తీసుకువచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న పెనుకొండ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

**సీఎం చంద్రబాబు దిగ్భ్రాంతి**

గొల్లపల్లి జలాశయంలో ఐదుగురు మహిళలు మృతి చెందిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రాణాలు కోల్పోయిన బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు, అక్కడ చేపడుతున్న సహాయక చర్యల గురించి స్థానిక అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. గొల్లపల్లి జలాశయం వద్దకు విహారయాత్రకు వెళ్లి ఐదుగురు మహిళలు మృత్యువాత పడటం చాలా బాధాకరమని మంత్రి లోకేశ్ అన్నారు. "మృతులకు నివాళులర్పిస్తున్నాను. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను. మృతుల కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుంది" అని హామీనిచ్చారు. ఐదుగురు మహిళలు మృతి చెందిన ఘటనపై మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో కలిసి విహారయాత్రకు వెళ్లిన మహిళలు ఈ విధంగా ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని బాధిత కుటుంబాలకు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు.

## సాయికృష్ణ హత్య కేసు సీబీఐకి

**సాధ్యమైనంత త్వరగా విచారణ జరపాలి**

**వారంలోగా రికార్డులు అప్పగించండి**

**మృతుడి తల్లికి రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలి**

(విజయవాడ - జయజయహే)

విజయవాడకు చెందిన గాదె సాయికృష్ణ కస్టోడియల్ మృతి కేసులో రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం (హైకోర్టు) కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసు దర్యాప్తును సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి అప్పగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేసింది. సాయికృష్ణ మరణానికి దారి తీసిన పరిస్థితులు, బాధ్యులైన అధికారులను వెంటనే గుర్తించి చట్టప్రకారం వారిని ప్రాసిక్యూట్ చేయాలని స్పష్టం చేసింది. ఈ మేరకు తక్షణమే కేసు నమోదు చేయాలని పేర్కొంది. ఈ దర్యాప్తు బాధ్యతను సీబీఐలోని ఓ సీనియర్ అధికారికి అప్పగించాలని నేరుగా సీబీఐ డైరెక్టర్‌కు న్యాయస్థానం ఆదేశాలు ఇచ్చింది. ఈ కేసు విచారణలో జాప్యం తగదని, సాధ్యమైనంత త్వరగా దర్యాప్తు పూర్తి చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసుకు సంబంధించిన పూర్తి రికార్డులను తక్షణమే బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశించింది. కేవలం వారంలోగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలంది. ఓ ప్రత్యేక మెసెంజర్ ద్వారా ఈ కేసు రికార్డులను నేరుగా సీబీఐ డైరెక్టర్‌కు పంపాలని రాష్ట్ర డీజీపీకి న్యాయస్థానం స్పష్టం చేసింది. అలాగే, సాయికృష్ణ మృతికి కారణమైన అధికారులను ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలిపెట్టొద్దని ధర్మాసనం పేర్కొంది. పోలీసు కస్టడీలో జరిగిన ఈ మరణానికి బాధ్యులైన అధికారులపై సర్వీస్ నిబంధనల ప్రకారం కఠినమైన శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. పోలీసు కస్టడీలో కుమారుడిని కోల్పోయి తీరని శోకంలో ఉన్న సాయికృష్ణ తల్లి విజయలక్ష్మికి హైకోర్టు తీర్పు కొంత ఊరటనిచ్చింది. బాధిత కుటుంబానికి పరిహారంగా రూ.25 లక్షలు చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయస్థానం ఆదేశించింది. తీర్పు వెలువడిన నాటి నుంచి సరిగ్గా నాలుగు వారాల్లోగా ఈ పరిహారం మొత్తాన్ని చెల్లించాలంది. ఆ నగదును పిటిషనర్ అయిన విజయలక్ష్మి బ్యాంక్ ఖాతాలో నేరుగా జమ చేయాలని స్పష్టం చేసింది. పోలీసుల విచారణపై నమ్మకం లేదని, ఈ కేసు దర్యాప్తును సీబీఐకి అప్పగించాలని కోరుతూ సాయికృష్ణ తల్లి విజయలక్ష్మి న్యాయస్థానంలో అనుబంధ పిటిషన్ దాఖలు చేశారు. వాదనలు విన్న ధర్మాసనం ఆమె వేసిన పిటిషన్‌ను అనుమతిస్తూ ఈ మేరకు తీర్పును వెలువరించింది.

## వందశాతం స్ట్రైక్ రేట్ లక్ష్యం

**కూటమి అభ్యర్థుల కోసం ఐక్యంగా పని చేయాలి**

**ట్రిబుల్ ఇంజిన్ సర్కారుతో అభివృద్ధి**

**స్థానిక ఎన్నికలపై ఎన్డీఏ నేతల టెలికాన్ఫరెన్స్**

(అమరావతి - జయజయహే)







రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించడమే లక్ష్యంగా పని చేయాలని కూటమి ముఖ్యనేతలు పిలుపునిచ్చారు. ఎన్డీఏ కూటమి అభ్యర్థుల గెలుపు కోసం మూడు పార్టీల నేతలు సమన్వయంతో, ఐక్యంగా పని చేయాలని సూచించారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా కూటమి పార్టీల నేతలతో ఎన్డీఏ ముఖ్యనేతలు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కూటమి నేతలతో మాట్లాడారు. కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎన్డీఏ నేతలు దిశానిర్దేశం చేశారు. విభేదాలు వస్తాయని ఎదురుచూస్తున్న వారికి భంగపాటు కలిగించాలని అన్నారు. స్థానిక ఎన్నికల్లో కూటమి ఐక్యతే విజయానికి పునాది కావాలని ఎన్డీఏ ముఖ్యనేతలు స్పష్టం చేశారు. కూటమిలో విభేదాలు వస్తాయని ఎదురుచూస్తున్న వారికి భంగపాటు కలిగించాలని అన్నారు. మూడు పార్టీలు ఒకటే జట్టు అనే బలమైన నినాదంతో ఎన్నికల బరిలోకి దిగుతున్నామని నేతలు స్పష్టం చేశారు. మూడు పార్టీల నేతలు కలిసికట్టుగా స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అభ్యర్థుల ఎంపిక నుంచి గెలుపు వరకు ఎలాంటి విభేదాలకూ తావులేకుండా సమష్టిగా పని చేయాలని సూచించారు. స్థానిక ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పాటు చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. ప్రధాని మోదీ సహకారంతో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల నేతృత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని, కూటమి ఐక్యతే రాష్ట్రానికి శ్రీరామరక్ష అని నేతలు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకున్న విషయాన్ని ప్రజలకు వివరిస్తూ, స్థానిక సంస్థల్లోనూ కూటమి జెండా ఎగురవేయడమే ధ్యేయంగా పని చేయాలని అన్నారు. మళ్లీ అలాంటి పరిస్థితులు రాకుండా కూటమి శ్రేణులన్నీ ఐక్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్క కార్యకర్త బాధ్యతగా కదిలి విజయానికి పునాది వేయాలని నేతలు ఈ సందర్భంగా దిశానిర్దేశం చేశారు.

# టీడీపీ మేయర్ అభ్యర్థిగా ముక్కా శ్రావణి!

### కూటమి మేయర్ అభ్యర్థిగా ఖరారు..

### రాజకీయ వారసత్వానికి అనుభవం తోడు!

### విశాఖ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామం

**విశాఖపట్నం, అక్టోబర్ 17, జయ జయహే**



గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ పీఠం చుట్టూ రాజకీయ ఉత్కంఠ నెలకొన్న వేళ.. కూటమి మేయర్ అభ్యర్థిగా డాక్టర్ ముక్కా శ్రావణి పేరు ఖరారు కావడం విశాఖ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. రాజకీయ కుటుంబ నేపథ్యం, ఉన్నత విద్యార్హతలు, గతంలో కార్పొరేటర్‌గా పనిచేసిన అనుభవం ఆమె అభ్యర్థిత్వానికి ప్రత్యేకతను తీసుకొచ్చాయి. మహిళా నాయకత్వానికి ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు, నగర రాజకీయాల్లో సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

**వైద్య విద్య నుంచి నగర రాజకీయాల వరకు..**

ఫిజియోథెరపీ వైద్యురాలిగా విద్యార్హత పొందిన డాక్టర్ ముక్కా శ్రావణికి ప్రజాప్రతినిధిగా పనిచేసిన అనుభవం ఉంది. గతంలో జీవీఎంసీ 26వ వార్డు కార్పొరేటర్‌గా బాధ్యతలు నిర్వహించారు. ఈ క్రమంలో స్థానిక సమస్యలు, ప్రజల అవసరాలు, నగర పాలనకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచుకున్నారు. ఇప్పుడు మేయర్ అభ్యర్థిగా ఆమె పేరు తెరపైకి రావడంతో నగర రాజకీయాల్లో ఆమె పాత్రపై ఆసక్తి నెలకొంది.

**తండ్రి రాజకీయ ప్రస్థానం.. కుమార్తెకు నేపథ్యం!**

డాక్టర్ ముక్కా శ్రావణి తండ్రి ముక్కా ముత్యాలనాయుడు గతంలో కార్పొరేటర్‌గా పనిచేశారు. తండ్రి రాజకీయ అనుభవం, స్థానికంగా ఉన్న పరిచయాలు, ప్రజాజీవితంతో కుటుంబానికి ఉన్న అనుబంధం శ్రావణి రాజకీయ ప్రస్థానానికి నేపథ్యంగా నిలిచాయి. అయితే రాజకీయ కుటుంబం నుంచి వచ్చిన నాయకురాలిగా కాకుండా, ప్రజాప్రతినిధిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకోవడం ఆమె ముందున్న ప్రధాన అంశంగా కనిపిస్తోంది.

**మహిళా ప్రాతినిధ్యానికి మరో అవకాశం!**

జీవీఎంసీ వంటి కీలక నగర పాలక సంస్థ మేయర్ అభ్యర్థిగా మహిళకు అవకాశం కల్పించడం ప్రాధాన్యం సంతరించుకుంది. నగర పాలనలో మహిళల భాగస్వామ్యం, స్థానిక సమస్యల పరిష్కారంలో వారి పాత్రపై మరోసారి చర్చ మొదలైంది. అభ్యర్థిత్వం ఖరారైన నేపథ్యంలో మేయర్ పీఠాన్ని అధిరోహిస్తే నగర అభివృద్ధిలో ఆమె ఎలాంటి ప్రాధాన్యాంశాలకు పెద్దపీట వేస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

**సామాజిక సమీకరణాలపై రాజకీయ వర్గాల దృష్టి!**

విశాఖ నగర రాజకీయాల్లో తూర్పు కాపు సామాజికవర్గానికి ఉన్న ప్రాధాన్యం కూడా డాక్టర్ ముక్కా శ్రావణి అభ్యర్థిత్వంతో చర్చకు వస్తోంది. మహిళా ప్రాతినిధ్యం, రాజకీయ నేపథ్యం, గత ప్రజాప్రతినిధి అనుభవం వంటి అంశాలు ఈ ఎంపికలో ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే ఈ రాజకీయ సమీకరణాలు మేయర్ ఎన్నికపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది తేలాల్సి ఉంది.

**అభివృద్ధి పనులే అసలైన గీటురాయి!**

విశాఖ నగరానికి మేయర్‌గా వ్యవహరించడం అంటే కేవలం రాజకీయ పదవిని చేపట్టడం మాత్రమే కాదు.. లక్షలాది మంది నగరవాసుల అవసరాలకు అనుగుణంగా పాలన సాగించడం కూడా. తాగునీటి సరఫరా, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, ట్రాఫిక్ సమస్యలు, నగర మౌలిక సదుపాయాల మెరుగుదల వంటి అంశాలు కీలకంగా నిలవనున్నాయి.

ఈ నేపథ్యంలో డాక్టర్ ముక్కా శ్రావణి అభ్యర్థిత్వం విశాఖ రాజకీయాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. రాజకీయ వారసత్వం, విద్యార్హతలు, ప్రజాప్రతినిధిగా అనుభవం ఒకవైపు.. నగర ప్రజల ఆశలు, అభివృద్ధి అవసరాలు మరోవైపు ఉన్నాయి. ఈ రెండింటి మధ్య సమన్వయం సాధించి నగర పాలనలో ఎలాంటి ప్రాధాన్యాలు నిర్ణయిస్తారన్నదే ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఎన్నికల కోడ్ నిబంధనలను పక్కాగా పాటించాలి

### ఉల్లంఘులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

### అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎస్ కె వి ప్రసాద్

**దేవరాపల్లి, అక్టోబర్ 16, జయ జయహే**



వచ్చేనెల మూడున జరగనున్న ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికల నేపథ్యంలో పక్కాగా ఎన్నికల కోడ్ నిబంధనలు పాటించాలని అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ ఎస్ కె వి ప్రసాద్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా మండల ప్రజలు రాజకీయ నాయకులు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈనెల 19 నుంచి 23 వరకు నామినేషన్లు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో స్వీకరిస్తున్నట్లు తెలిపారు. 24 పరిశీలన, 27న ఉపసంహరణ, అదే రోజు సాయంత్రం తుది అభ్యర్థుల జాబితాను వెల్లడిస్తామన్నారు. నవంబర్ 3న ఎన్నిక నిర్వహించి, 5న కౌంటింగ్ చేపట్టి ఫలితాలు వెల్లడిస్తామన్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా ఎస్ మంజులవాణి, ఏ ఆర్ ఓ గా ఎస్ కె వి ప్రసాద్, (ఎంపీడీఓ ), తహసీల్దార్ పి. లక్ష్మిదేవిని ఉన్నతాధికారులుగా నియమించారు. ఎన్నికల నియమావళి కమిటీ సభ్యులుగా ఎంపీడీవో వరప్రసాద్, తహసీల్దార్ లక్ష్మీదేవి,ఎస్ఐ వి. సత్యనారాయణ ఉంటారన్నారు. గ్రామాల్లో ఫ్లెక్సీలు, శిలాఫలకాలు, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వెయ్యాలని పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. ఈ విషయంలో రాజకీయ పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయం పరిపాలన అధికారి డి.వి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# గంజాయి మాఫియాపై ఉక్కు పాదం

## పోలీసులుకు పట్టుబడిన 140 కేజీల గంజాయి





**అనకాపల్లి జయ జయహే**

జిల్లాలో మాదకద్రవ్యాల నిరోదానికి చేపట్టిన ప్రత్యేక నిఘా మరియు ఉక్కు పాదం చర్యల్లో భాగంగా కసింకోట పోలీసులు ఈగల్ టీం సంయుక్తంగా భారీ గంజాయి అక్రమ రవాణాను చాకచక్యంగా భగ్నం చేయడం జరిగింది ఎన్ హెచ్ 16 జాతీయ రహదారిపై నిర్వహించిన తనిఖీల్లో దాదాపు 140 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది కసింకోట పోలీస్ స్టేషన్ సిఐ ఏ స్వామి నాయుడు అందిన ముందస్తు విశ్వసనీయ సమాచారం మేరకు ఈగల్ టీం మరియు కసింకోట పోలీస్ సిబ్బంది అప్రమత్తమై జాతీయ రహదారిపై కసింకోట సమీపంలోని హోప్ హోటల్ ఎదురుగా రహదారిపై వెళ్తున్న వాహనాలను రొటీన్ గా ప్రతిరోజు జరిగే చెకింగ్ లో భాగంగా తనిఖీలు చేపట్టడం జరిగింది . ఆ క్రమంలో అటుగా వచ్చిన +జీ01ణ్గ7861 నంబరు గల కంటైనర్ లారీని ఆపగా అందులోని ఇద్దరు వ్యక్తులు పోలీసులు రావటం గమనించి పారిపోయేందుకు యత్నించారు అప్రమత్తమైన పోలీసులు వారిని వెంబడించి పట్టుకోవడం జరిగింది కంటైనర్ లారీని నిశితంగా పరిశీలించిన పోలీసులు విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి ఎవరికీ అనుమానం రాకుండా డ్రైవర్ సీట్ వెనుక భాగంలో ప్రత్యేకంగా ఒక రహస్య క్యాబిన్ నిర్మించడం జరిగింది . అందులో దాచిన 28 గంజాయి ప్యాకెట్లు మొత్తం 140 కేజీలు గంజాయి పట్టుబట్టడం జరిగింది గంజాయి రవాణాకు ఉపయోగించిన కంటైనర్ లారీలో ఒక ఆండ్రాయిడ్ స్మార్ట్ ఫోన్ మరియు ఒక కీప్యాడ్ ఫోను పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది ప్రాథమిక విచారణలో రాజస్థాన్ కు చెందిన కిషన్ జి జాట్ అనే ప్రధాన సూత్రధారి ఆదేశాల మేరకు వీరు ఒడిస్సా రాష్ట్రం నుంచి కొందరు వ్యక్తులు వద్ద నుంచి గంజాయిని స్వీకరించినట్లు పోలీసు విచారణలో చేరింది అనంతరం మర్రిపాలెం టోల్ ప్లాజా సమీపంలో లే బై రోడ్డులో లారీ క్యాబిన్లో దాచిన గంజాయి రాజస్థాన్కు తరలించేందుకు పక్కా ప్రణాళిక వేసినట్లు వెల్లడైంది ఈ అంతర్రాష్ట్ర గంజాయి నెట్వర్క్ లో ఉన్న ఇద్దరు నిందితులు సరఫరాదారుల వివరాలను వెలికి తీసేందుకు ప్రత్యేక బృందాలతో దర్యాప్తు వేగవంతం చేయడం జరిగింది పట్టుబడిన ప్రధాన నిందితుడు సద్దాం హుస్సేన్ ను అరెస్టు చేసి విశాఖపట్టణం సెంట్రల్ జైలు కు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగింది చట్టం సంఘర్షణలో ఉన్న మైనర్ బాలుడిని(17) విశాఖపట్నంలోని జువెల్ జస్టిస్ బోర్డు ఎదుట హాజరు పరిచయం జరిగింది ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా మీడియాతో మాట్లాడుతూ అనకాపల్లి జిల్లా గంజాయి మాదక రహిత జిల్లాగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని ఈ జిల్లా మీదుగా అక్రమ రవాణా చేసేందుకు ఎంతటి అధునాతన మార్గాలు ఎంచుకున్న పోలీసుల బ్యాగ్ కన్ను నుంచి తప్పించుకోలేరని గంజాయి సాగు నిల్వ రవాణా కొనుగోలు లేదా విక్రయాలలో ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని భాగస్వాములయ్యే వారిపై చక్ర ప్రకారము కఠిన చర్యలు తీసుకుంటామని అలవాటు పడిన నేరగాళ్లపై పిడి యాక్ట్ నమోదు చేయడంతో పాటు వారి అక్రమ ఆస్తులు జప్తు చేసే ప్రక్రియను కూడా వేగవంతం చేస్తామని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు యువత భవిష్యత్తును నాశనం చేసే మాదకద్రవ్యాలపై సమాజం కూడా పోరాడాలని ప్రజలు లేదే వాహనదారులు తమ పరిసరాల్లో గంజాయి రవాణా పై ఏ సమాచారం ఉన్న నిర్ణయంగా పోలీసులకు తెలుపవచ్చని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని సకాలంలో స్పందించి చాకచక్యంగా గంజాయి రవాణా అడ్డుకున్న కసింకోట సీఐ ఏ స్వామి నాయుడు ఈగల్ టీం సభ్యులను కసింకోట పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి ప్రశంసా పత్రాలు నగదు రివార్డులను అందజేయడం జరిగింది ఈ సమావేశంలో అదనపు ఎస్పీ ఎల్ మోహన్ రావు అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ పి వి వి నరసింహారావు ఎస్ బి డి ఎస్ పి వి బాబ్జీరావు ఎస్ బి సి ఐ బాల సూర్యారావు ఈగల్ టీం ఇన్స్పెక్టర్ నారాయణరావు అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## వైసీపీ కక్షపూరిత రాజకీయాలు

### - ఉనికి కోసం అన్నమయ్య జిల్లా ప్రశాంతతను బలిచేయొద్దు

### - శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు

### - మంత్రి మండిపల్లి రాం ప్రసాద్ రెడ్డి

**అన్నమయ్య జిల్లా, అక్టోబర్ 17, జయ జయహే**

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా అన్నమయ్య జిల్లాలో వైసీపీ కక్షపూరిత రాజకీయాలకు తెరలేపుతోందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆరోపించారు. పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి, రాయచోటిలో శ్రీకాంత్ రెడ్డి అల్లర్లు, గొడవలను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. రాజకీయ ఉనికిని కాపాడుకోవడం కోసం జిల్లా ప్రశాంతతను బలిచేయొద్దని హితవు పలికారు. ప్రజాస్వామ్య పద్ధతిలో రాజకీయాలు చేయడం చేతకాక వైసీపీ నేతలు కక్షసాధింపు రాజకీయాలకు పాల్పడుతున్నారని మంత్రి మండిపడ్డారు. తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి కార్యకర్తల ద్వారా విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. రాజకీయ ప్రయోజనాల కోసం అన్నమయ్య జిల్లాను అశాంతికి నిలయంగా మార్చాలని చూడటం సరికాదన్నారు. ప్రజలు అభివృద్ధిని కోరుకుంటుంటే వైసీపీ నేతలు గొడవలు, ఘర్షణల ద్వారా రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. అన్నమయ్య జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు. రెచ్చగొట్టే రాజకీయాలకు పాల్పడితే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హెచ్చరించారు.



## పరిషత్ ఎన్నికలకు 21నుండి నామినేషన్ల స్వీకరణ

### సమీక్షించిన సంయుక్త కలెక్టర్ జి. విద్యాధరి

**విశాఖపట్నం, అక్టోబరు 16, జయ జయహే**

ఎం.పి.టి.సి, జెడ్. పి.టి.సి ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ఈ నెల 21వ తేదీ నుండి స్వీకరించడం జరుగుతుందని, ఎన్నికలు నవంబర్ 3న, ఓట్ల లెక్కింపు 5వ తేదీన జరుగుతాయని సంయుక్త కలెక్టర్ జి.విద్యాధరి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో ఏర్పాట్లు పై జేసీ సమీక్షించారు. సజావుగా ఎన్నికల నిర్వహించుటకు గానూ నోడల్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. డివిజనల్ స్థాయి లో ఆర్.డి. ఓ లు ఇంచార్జ్ లుగా వుంటారని, అసిస్టెంట్ అథారిటీ గా ఎం.పి.డి. ఓ లు వ్యవహరిస్తారని తెలిపారు. 203 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేయడమైందని, ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద కనీస వసతులు ఉండేలా పంచాయతీ రాజ్ ఎస్.ఈ చూడాలనిసూచించారు. మోడల్ కోడ్ వెంటనే అమలులోకి వస్తుందని తెలిపారు. పార్టీల ప్రతినిధుల ఫోటోలు, ఫ్లెక్సీలు తొలగించాలని, రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేయాలని తెలిపారు. ఎన్నికల సామాగ్రిని, పోలింగ్ అధికారులను సిబ్బందిని నియమించడం జరిగిందని, వారికి శిక్షణలు కూడా వెంటనే ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల విధులలో స్వంత తెలివితేటలను వాడకూడదని, పనులన్నీ ఇచ్చిన గడువులోగానే పూర్తి చెయ్యాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సి.ఈ. ఓ నారాయణమూర్తి, డిప్యూటీ సి.ఈ. ఓ సందీప్, ఆర్.డి. ఓ దిలీప్ చక్రవర్తి, డి.ఈ. ఓ ప్రేమ్ కుమార్, పూర్ణిమ, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి అవతారంలో కొలువై ఉన్న దుర్గ అమ్మవారు

**అనకాపల్లి జయ జయహే**



అనకాపల్లి గవరపాలెం శతకం పట్టు లో కొలువై ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి మహోత్సవంలో భాగంగా శుక్రవారం అమ్మవారు మూలా నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవిగా అలంకారం లో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది . ఉదయగిరి చంద్రశేఖర్ ఆలయ ప్రధాన అర్చకుల కే హరి నారాయణ ఆధ్వర్యంలో అమ్మవారికి నిత్య పూజలు పంచామృత అభిషేకాలు నిత్యం ఈ శరన్నవరాత్రి మహోత్సవాలో జరిపించడం జరుగుతున్నది ఆలయం వద్ద విద్యార్థిని విద్యార్థుల చే సరస్వతీ పూజ నిర్వహించి ఆలయ శాశ్వత చైర్మన్ నాయుడు భాగ్యలక్ష్మి దంపతులు విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పంపిణీ చేయడం జరిగింది మాజీ ఎమ్మెల్యే తెలుగుదేశం పార్టీ నాయకులు పేల గోవింద సత్యనారాయణ ఆలయ చైర్మన్ కాంగ్రేగుల నాయుడు అండ్ బ్రదర్స్ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవాని భక్తులకు నవరాత్రి పది రోజులు అన్న సమారాధన నిర్వహించడం జరుగుతున్నది . ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు నాయుడు వ్యవస్థాపకులు పివి రమణ కమిటీ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ ఉత్సవ కమిటీ సభ్యులు దాడి నాగభూషణ్ వై శ్రీను వి ల్లూరి ఫణి భవాని భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

For a pure tomorrow.. జయహో




## గంజాయి అక్రమ రవాణా దారులపై జిల్లా పోలీసులు మోపిన ఉక్కు పాదం

అనకాపల్లి జయ జయహే

అనకాపల్లి జిల్లాలో గంజాయి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా మరియు విక్రయాలను సమూలంగా నిర్మూలించే దిశగా జిల్లా పోలిస్య యంత్రాంగం కఠిన చర్యలు కొనసాగిస్తుందని ఇందులో భాగంగా వరుసగా గంజాయి అక్రమ రవాణా విక్రయాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం పిట్ ఎన్ డి పి ఎస్ 1988 చట్టం కింద డి టెన్షన్ ఉత్తర్వులు అమలు చేసి నిందితుడని విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది . నీలగిరి హరీష్ 25 సంవత్సరాలు ఇతను సెప్టిక్ ట్యాంక్ డ్రైవర్ గా అనకాపల్లి మండలం సుబ్రహ్మణ్యం కాలనీ సత్యనారాయణపురం పంచాయతీ లో నివసిస్తున్నాడు అయితే నిందితుడు అల్లూరు సీతా రామరాజు జిల్లా ఏజెన్సీ ప్రాంతాల నుండి పెద్ద ఎత్తున గంజాయి సేకరించి అనకాపల్లి మరియు పరిసర ప్రాంతాల్లో విద్యార్థులు యువతకు విక్రయిస్తూ ప్రజా ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగిస్తున్నట్లు పోలీసు దర్యాప్తులో తేలింది గతంలో నమోదైన కేసులు అనకాపల్లి టౌన్ పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 362 2024లో ఇతనే వద్ద నుంచి మూడు కేజీలు గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది మరొక కేసులో క్రైమ్ నెంబర్ 14/ 2026 లో 5.10 కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది ఇలా పదేపదే గంజాయి రవాణా మరియు విక్రయాలకు పాల్పడుతూ బెయిల్ పై బయటకు వచ్చి మళ్లీ నేర కార్యకలాపాలను కొనసాగిస్తూ ఉండడంతో అనకాపల్లి జిల్లా ఎస్పీ పంపిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం స్పందించి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ రెవెన్యూ ఎక్సేంజ్ ప్రిన్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ముఖేష్ కుమార్ మీనా జీవో ఆర్టీ నంబర్ 17 99/ 13 10 26 ద్వారా నిందితుడపై ఫిట్ ఎన్ డి పి ఎస్ చట్టం కింద నిర్బంధ డి టెన్షన్ ఉత్తర్వులు ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది అనకాపల్లి టౌన్ సిఐ జి ప్రేమ్ కుమార్ జిల్లా ఎన్డిపిఎస్ సెల్ సిఐ పిల్లా రమేషు అనకాపల్లి టౌన్ ఎస్ఐ షేక్ జిలాని సంయుక్త ఆధ్వర్యంలో పోలీసు బృందం ఈ ఆపరేషన్ నిర్వహించి ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిందితుడు నీలగిరి హరీష్ ను అదుపులోకి తీసుకొని పటిష్ట పోలీసు భద్రత నడుమ విశాఖపట్నం సెంట్రల్ జైలుకు తరలించడం జరిగింది

# మహిళల ఉపాధికి మరింత ఊతమివ్వాలి!

(ప్రతాప్)

**మహిళలను ఆర్థికంగా నిలబెట్టేందుకు పదేళ్లపాటు సాగిన కృషి నిరంతరాయంగా కొనసాగాలి. లక్షలాది స్వయం సహాయక సంఘాల ద్వారా కోటిమందికి పైగా మహిళలకు ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించిన పథకానికి మరింత బలం చేకూర్చాల్సిన అవసరం ఏర్పడింది. ఒక పథకం అమలు గడువు ముగిసినంత మాత్రాన దాని ద్వారా సాధించిన పురోగతి నిలిచిపోకూడదు. మహిళలకు తాత్కాలిక ఆర్థిక సహాయం అందించడం కంటే స్థిరమైన ఉపాధి, నిరంతర ఆదాయం, ఆర్థిక భద్రత కల్పించడమే నిజమైన సాధికారత.**



కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన--జాతీయ పట్టణ జీవనోపాధి మిషన్ ఈ దిశగా గణనీయమైన ఫలితాలు సాధించింది. అధికారిక గణాంకాల ప్రకారం, 2024 సెప్టెంబర్ 30 నాటికి దేశవ్యాప్తంగా 10,02,545 స్వయం సహాయక సంఘాలు ఏర్పడ్డాయి. కోటిమందికి పైగా పట్టణ పేద మహిళలు వీటిలో భాగస్వాములయ్యారు. 15,42,952 మందికి నైపుణ్య శిక్షణ అందించగా, 8,43,299 మంది శిక్షణ పొందినవారికి ఉపాధి అవకాశాలు లభించాయి. సూక్ష్మ వ్యాపారాల ఏర్పాటుకు 9.81 లక్షల మందికి సహాయం అందింది. స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు అనుసంధాన కార్యక్రమం కింద 6.42 లక్షలకు పైగా రుణాలు మంజూరయ్యాయి. ఈ విజయాలను మరింత విస్తరించాల్సిన అవసరం ఉంది.

అయితే మిషన్ అమలు గడువు 2024 సెప్టెంబర్‌తో ముగిసింది. అనంతరం కేంద్రం 25 నగరాల్లో రూ.180 కోట్ల వ్యయ ప్రణాళికతో కొత్త పట్టణ జీవనోపాధి కార్యక్రమాన్ని



ప్రయోగాత్మకంగా ప్రారంభించింది. నిర్మాణ, రవాణా, గృహ సేవలు, పారిశుద్ధ్యం, సంరక్షణ, గిగ్ ఉపాధి రంగాల్లో పనిచేసేవారికి అవకాశాలు విస్తరించడం దీని లక్ష్యం. ఈ ప్రయత్నాన్ని స్వాగతిస్తూనే ఇప్పటికే ఏర్పడిన మహిళా సంఘాలకు నిరంతర సంస్థాగత సహకారం అందించడం అత్యంత అవసరం.

తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, త్రిపుర రాష్ట్రాలు ఈ విషయమై కేంద్రానికి విజ్ఞప్తులు చేశాయి. తమిళనాడు రూ.350 కోట్లు, మధ్యప్రదేశ్ రూ.101 కోట్లు, మహారాష్ట్ర సుమారు రూ.81 కోట్లు, త్రిపుర రూ.6.5 కోట్ల ఆర్థిక సహాయాన్ని కోరాయి. ఇవి రాష్ట్రాలు అభ్యర్థించిన మొత్తాలు. రాజకీయాలకు అతీతంగా వ్యక్తమవుతున్న ఈ ఆందోళన మహిళా సంఘాల కొనసాగింపునకు ఉన్న ప్రాధాన్యాన్ని తెలియజేస్తోంది. కేంద్రం, రాష్ట్రాలు సమన్వయంతో దీర్ఘకాలిక కార్యాచరణ రూపొందించడం సముచితం.

మహిళల ఉపాధి పరిస్థితిని పరిశీలిస్తే ఈ అవసరం మరింత స్పష్టమవుతుంది. జాతీయ గణాంక కార్యాలయం ఆగస్టు 2026లో నిర్వహించిన ఉపాధి సర్వే ప్రకారం, దేశవ్యాప్తంగా 15 ఏళ్లు పైబడిన మహిళల శ్రామికశక్తి భాగస్వామ్యం 34.8 శాతం. గ్రామీణ ప్రాంతాల్లో 39.4 శాతం కాగా, పట్టణాల్లో 25.4 శాతమే నమోదైంది. ఏడాది క్రితం పట్టణ మహిళల భాగస్వామ్యం 26.1 శాతంగా ఉ ఒడటం గమనార్హం. ఉపాధి అవకాశాల విస్తరణతోపాటు మహిళలు ఉద్యోగాల్లో కొనసాగేందుకు అనువైన పరిస్థితులు కల్పించాలి.

కేరళలోని కుటుంబశ్రీ వంటి విజయవంతమైన నమూనాలను ఆదర్శంగా తీసుకోవాలి. పొదుపు సంఘాలు చిన్న వ్యాపారాలు, ఆహార తయారీ, వ్యర్థాల నిర్వహణ, సేవా రంగాల్లో ఎదిగేందుకు అవసరమైన మద్దతు అందించాలి. తక్కువ వడ్డీ రుణాలు, నైపుణ్యాభివృద్ధి, డిజిటల్ మార్కెటింగ్, ఉత్పత్తులకు మార్కెట్ సౌకర్యాలు కల్పించాలి. పిల్లల సంరక్షణ కేంద్రాలు, సురక్షిత రవాణా, అనువైన పని వేళలు మహిళల ఉపాధి అవకాశాలను మరింత మెరుగుపరుస్తాయి.

స్వయం సహాయక సంఘాల విజయాన్ని వాటి సంఖ్యతో మాత్రమే అంచనా వేయరాదు. సభ్యుల ఆదాయం ఎంత పెరిగింది, ఎన్ని వ్యాపారాలు నిలదొక్కుకున్నాయి, ఎంతమందికి స్థిరమైన ఉపాధి లభించిందనే అంశాలను ప్రధాన కొలమానాలుగా తీసుకోవాలి. బ్యాంకులు, పరిశ్రమలు, స్థానిక సంస్థల సహకారంతో మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలి.

మహిళల సాధికారతకు కొత్త పథకాలు ఎంత ముఖ్యమో, ఇప్పటికే సాధించిన విజయాలను నిలబెట్టుకోవడం కూడా అంతే ముఖ్యం. మహిళలను కేవలం సంక్షేమ పథకాల లబ్ధిదారులుగా కాకుండా సంపద సృష్టికర్తలుగా తీర్చిదిద్దాలి. మహిళలకు తాత్కాలిక ఆర్థిక సహాయం కాదు, దీర్ఘకాలిక ఉ పాధి భరోసా కావాలి. మహిళను ఆర్థికంగా నిలబెట్టడమంటే ఒక కుటుంబాన్ని ఆదుకోవడమే కాదు, దేశ ఆర్థిక వ్యవస్థకు బలమైన పునాది వేయడమే!

# మార్కెట్లలో జోరు.. వ్యాపార రంగంలో కీలక పరిణామాలు!

(హెచ్. ప్రతాప్)




**1. సెన్సెక్స్ 1,534 పాయింట్లు పైకి.. మార్కెట్లలో భారీ ర్యాలీ!**

దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాలతో ముగిశాయి. బీఎస్ఈ సెన్సెక్స్ 1,533.72 పాయింట్లు (2.11 శాతం) పెరిగి 74,315.61 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 374.65 పాయింట్లు (1.66 శాతం) లాభపడి 22,997.35 వద్ద ముగిసింది. ఐటీ, బ్యాంకింగ్, ఆటోమొబైల్ షేర్లకు కొనుగోళ్ల మద్దతు లభించింది. అంతర్జాతీయ చమురు ధరలు కొంత తగ్గడం, రూపాయి బలపడటం, కంపెనీల ఆర్థిక ఫలితాలపై ఆశావహ అంచనాలు మార్కెట్లకు ఊతమిచ్చాయి. టెక్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, రిలయన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. ఆసియా మార్కెట్లలో ప్రతికూల పరిస్థితులు ఉన్నప్పటికీ దేశీయ సూచీలు రెండు వారాల గరిష్ఠ స్థాయికి చేరడం విశేషం.

**2. ఐడీబీఐ బ్యాంకులో 60.72 శాతం వాటా విక్రయం!**

భారత బ్యాంకింగ్ రంగంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఐడీబీఐ బ్యాంకులో కేంద్ర ప్రభుత్వం, ఎల్ఐసీ సంయుక్తంగా కలిగి ఉన్న 60.72 శాతం వాటాను కెనడాకు చెందిన ఫెయిర్‌ఫాక్స్ ఫైనాన్షియల్ హోల్డింగ్స్‌కు రూ.52,878 కోట్లకు విక్రయించేందుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్రం వాటా 30.48 శాతం, ఎల్ఐసీ వాటా 30.24 శాతం. లావాదేవీ పూర్తయిన తర్వాత కేంద్రానికి 15 శాతం, ఎల్ఐసీకి 19 శాతం వాటా మిగులుతుంది. భారత ఆర్థిక సేవల రంగంలో అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఒప్పందంగా ఇది నిలవనుంది. ఈ నేపథ్యంలో బ్యాంకింగ్ రంగంలో విదేశీ పెట్టుబడుల విస్తరణపై ఆసక్తి పెరిగింది.

**3. రూ.30,213 కోట్లతో జియో మెగా ఐపీఓ!**

భారత స్టాక్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద పబ్లిక్ ఇష్యూకు జియో ప్లాట్‌ఫామ్స్ సిద్ధమైంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థ జియో అక్టోబర్ 21 నుంచి 23 వరకు ఐపీఓ నిర్వహించనుంది. ఒక్కో షేరు ధరను రూ.1,065 నుంచి రూ.1,119గా నిర్ణయించారు. మొత్తం 27 కోట్ల కొత్త షేర్ల ద్వారా గరిష్ఠంగా రూ.30,213 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. కనీసం 12 షేర్లకు దరఖాస్తు చేయాలి. గరిష్ఠ ధర ప్రకారం కనీస పెట్టుబడి రూ.13,428. అక్టోబర్ 28న షేర్లు మార్కెట్లో లిస్ట్ అయ్యే అవకాశముంది. భారత టెలికాం, డిజిటల్ సేవల రంగానికి ఈ ఐపీఓ కీలక మైలురాయిగా భావిస్తున్నారు.

**4. ఎగుమతుల్లో 23 శాతం వృద్ధి.. వాణిజ్య లోటు పెరుగుదల!**

సెప్టెంబర్‌లో భారత వస్తు ఎగుమతులు గత ఏడాది ఇదే నెలతో పోలిస్తే 23.04 శాతం పెరిగి 4,440 కోట్ల డాలర్లకు చేరాయి. దిగుమతులు 7,461 కోట్ల డాలర్లుగా నమోదయ్యాయి. ఫలితంగా వాణిజ్య లోటు 3,021 కోట్ల డాలర్లకు పెరిగింది. ఆగస్టులో ఈ లోటు 2,686 కోట్ల డాలర్లు. అయితే గత ఏడాది సెప్టెంబర్‌లో నమోదైన సుమారు 3,300 కోట్ల డాలర్లతో పోలిస్తే తగ్గింది. ఎలక్ట్రానిక్స్, ఇంజినీరింగ్ వస్తువులు, పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతుల్లో పురోగతి కనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో వస్తు ఎగుమతులు 25,989 కోట్ల డాలర్లకు చేరడం భారత విదేశీ వాణిజ్యంలో సానుకూల పరిణామంగా నిలిచింది.

## శరన్నవరాత్రుల ప్రత్యేక శీర్షిక 7వ రోజు శ్రీ మహాలక్ష్మి దేవి అలంకరణ

అష్టలక్ష్ములలో సమిష్టి రూపం అమృత స్వరూపిణి త్రిశక్తులను ఒక రూపం మహాలక్ష్మి. దారిధ్ర్యం తొలగిపోవాలన్నా విజయం లభించాలన్న మహాలక్ష్మి దేవతార్చన తప్పక చేయాలి. కనకధారా స్తోత్రం పటిస్తూ 41 రోజులు కనకధారా పారాయణ చేస్తే మహాలక్ష్మి అమ్మవారి యొక్క కటాక్షం తప్పక కలుగుతుంది. ఇంద్రకీలాద్రిపై కనకదుర్గమ్మ మహాలక్ష్మిగా దర్శనమిస్తుంది.




**అలంకరణ విశిష్టత:-**

ఎందుకు ప్రత్యేకం: అష్టలక్ష్ముల సమష్టి రూపం - అమృత స్వరూపిణి. త్రిశక్తుల్లో మధ్య 3 రోజులు క్రియాశక్తి రూపమైన మహాలక్ష్మి. ఈ రోజు దర్శిస్తే దారిద్ర్యం తొలగి ఐశ్వర్యం, విజయం లభిస్తుందని నమ్మకము.

**వస్త్రం:**

ముదురు గులాబీ రంగు పట్టు చీర. రెండు చేతుల్లో తామర పూలు, అభయ-వరద ముద్రలతో, ఇరువైపులా గజరాజులు సేవిస్తూ దర్శనము చేసుకోవాలి.

**ఆభరణాలు:**

గజరాజు, అభయ హస్తాలు, వడ్డాణం, కర్ణాభరణాలు, ధనరాశులు, కంఠాభరణాలు

- పూలు: కలువ, పారిజాత పూలు, తెల్లని పూలు.

**నైవేద్యం విశిష్టత:**

ఈ రోజు అమ్మవారికి చాలా ప్రత్యేకమైన నైవేద్యాలు చేస్తారు:

ముఖ్య నైవేద్యం: పూర్ణం బూరెలు, చక్ర పొంగలి, క్షీరాన్నం (పాల పాయ-సం.

**ఇంకొన్ని ప్రదేశాలలో :**

బెల్లంతో చేసిన పాయసం, అటుకులు, బెల్లం, కొబ్బరి కూడా సమర్పిస్తారు. ఈ రోజు అన్నదానం చేయడం చాలా మంచిదని చెబుతారు.

**పూజ ఎలా చేయాలి?**

- శ్రీ సూక్తం, లక్ష్మీ అష్టకం, కనకధారా స్తోత్రం పఠించాలి
- ఓం శ్రీం హ్రీం క్లీం మహాలక్ష్మ్యై స్వాహా అని 108 సార్లు జపం
- తెల్ల పూలు, పసుపు కుంకుమ సమర్పించి, సాయంత్రం దీపారాధన

యా దేవీ సర్వభూతేషు
లక్ష్మీ రూపేణ సంస్థితా...
ఈ రోజు మహాలక్ష్మీ దేవిని పూజిస్తే
ధన, ధాన్య, సౌభాగ్యాలు
కలుగుతాయి.

రచన
ఏ. బాల సౌజన్య కూమారి
తెలుగు ఆచార్యులు,
నంది అవార్డు గ్రహీత
ఆధ్యాత్మిక వేత్త,
ప్రవచన కర్త.



# రావనపల్లి సెగ్మెంట్‌లో జనసేన ముఖ్య నేతల సమావేశం

**కొయ్యూరు, (జయ జయహే న్యూస్) అక్టోబర్ 17,**

కొయ్యూరు మండల పరిధిలో త్వరలో జరగనున్న 14 ఎంపీటీసీ సెగ్మెంట్ల ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమిలో భాగంగా జనసేన పార్టీ వ్యూహంపై సమావేశం జరిగింది.రావనపల్లి సెగ్మెంట్ పరిధిలోని చింతలమ్మ గుడి వద్ద కొయ్యూరు మండల జనసేన పార్టీ ముఖ్య నాయకులతో ఈ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో 14 సెగ్మెంట్ల పరిధిలో జనసేన పార్టీ కార్యకర్తలు ఎక్కడ పోటీ చేయాలి, కూటమి అభ్యర్థులు నిలబడిన చోట ఏ విధంగా సహకరించాలి అనే అంశాలపై చర్చించారు.జనసేన పార్టీ నుంచి 4 నుంచి 5 ఎంపీటీసీ అభ్యర్థులను నిలబెట్టాలని నిర్ణయించారు. ఎక్కడెక్కడ పోటీ చేయాలనే పూర్తి బయోడేటాను అరకు, పాడేరు నియోజకవర్గాల జనసేన పార్టీ ఇంఛార్జి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జానపద కళలు ఽ సృజనాత్మక అకాడమీ చైర్మన్ వంపూరు గంగులయ్య కి అందజేయనున్నట్లు తెలిపారు.పార్టీ అధిష్టానం నిర్ణయమే తమ నిర్ణయంగా భావించి, కూటమి అభ్యర్థులకు పూర్తి సహకారం అందజేస్తామని ఈ సందర్భంగా తీర్మానించారు.ఈ




కార్యక్రమంలో కొయ్యూరు మండల జనసేన పార్టీ మహిళా మండల అధ్యక్షురాలు, అరకు పార్లమెంటరీ సమాచార సేకరణ కమిటీ సభ్యురాలు సెగ్గే భావన సాయి జయంతి, సమాచార సేకరణ సభ్యుడు సీహెచ్ సిద్దు (సత్తిబాబు), మండల గౌరవ అధ్యక్షుడు సాగిన బుజ్జి బాబు, కంటారం పంచాయతీ అధ్యక్షుడు గంటా శివాజీ, కొమ్మిక పంచాయతీ అధ్యక్షుడు గాలి భీమరాజు, మంప పంచాయతీ అధ్యక్షుడు కె. నాగేంద్ర, మండల ఉపాధ్యక్షుడు పూర్రా రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# మేయర్ పీఠం మాదిగలకే

**రాజమహేంద్రవరం: జయ జయహేఅక్టోబరు16:**

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ మేయర్ పదవిని మాదిగ సామాజికవర్గానికి కేటాయించాలనిఎమ్మార్పీఎస్ జాతీయ పొలిట్‌బ్యూరో సభ్యుడు ముమ్మిడివరపు చిన సుబ్బారావు మాదిగ డిమాండ్ చేశారు. కూటమి అధికారంలోకి రావడానికి కష్టపడి పనిచేసిన మాదిగ కార్యకర్తలకు పదవుల పంపిణీలో తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు.రాజమహేంద్రవరంలోని సూర్య హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగర మేయర్ పదవి ఎస్సీ వర్గానికి కేటాయించిన నేపథ్యంలో మాదిగసామాజికవర్గానికి అవకాశం కల్పించాలని అన్నారు. గత నాలుగు నెలలుగాపంచాయతీ వార్డుల నుంచి జెడ్పీటిసి , జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, ఎంపి స్థాయిల వరకు మాదిగలకు రాజకీయ అవకాశాలు కల్పించాలని కూటమి నాయకులను కోరుతున్నట్లు తెలిపారు.టిడిపి , బిజెపి , జనసేన పార్టీల విజయానికి క్షేత్రస్థాయిలో కృషి చేసిన కార్యకర్తలను పదవుల కేటాయింపులో విస్మరించడం తగదన్నారు. పార్టీ జెండాలను మోస్తూ, పార్టీ బలోపేతానికి నిరంతరం పనిచేసిన బడుగు, బలహీన వర్గాలకు చెందిననాయకులకు గుర్తింపు ఇవ్వాలని కోరారు. డబ్బు ఉన్నవారికే పదవులు దక్కితే, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసిన సామాన్య కార్యకర్తలకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మాదిగ, మాల సామాజికవర్గాల కార్యకర్తల సేవలను వినియోగించుకుని, పదవులు కేటాయించే సమయంలో వారికి అవకాశం కల్పించకపోవడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. రాష్ట్ర, జిల్లా స్థాయి కూటమి నాయకులు మాదిగ నాయకులతో చర్చించి, వారికి దక్కాల్సిన రాజకీయ ప్రాతినిధ్యంపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా నాయకుడు డాన్ సూరి మాదిగ, ఎమ్మార్పీఎస్ నగర ఇన్‌చార్జి తోలేటి రాంప్రసాద్ మాదిగ, ఎంఎస్పి వైరల రమేష్ మాదిగ, రాచర్ల సుధాకర్, గాలంకి రాము, కత్తి సోమరాజు, ముప్పిడి దానియేలు మాదిగ, ఎల్లారావు మాదిగ, బంటపల్లి బాలు, కురాల రాజు తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల వేళ నేతల విగ్రహాలకు ముసుగులు

**దేవరాపల్లి, అక్టోబర్ 16, జయ జయహే**



స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి రావడంతో మండలంలో అధికారులు, సచివాలయ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఎన్నికల కోడ్‌కు అనుగుణంగా రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేస్తూ, బహిరంగ ప్రదేశాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగిస్తున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రచార ఫ్లెక్సీలు, బ్యానర్లను తొలగించే ప్రక్రియ కొనసాగుతోంది. ఎన్నికల సమయంలో ఓటర్లను ప్రభావితం చేసే విధంగా రాజకీయ పార్టీల ప్రచారానికి అవకాశం లేకుండా ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అమలు చేస్తున్నారు.ఎన్నికల నియమావళి ప్రకారం ప్రభుత్వ కార్యాలయాలు, బహిరంగ ప్రదేశాల్లో రాజకీయ ప్రచారానికి సంబంధించిన పోస్టర్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలను తొలగించాల్సి ఉంటుంది. అలాగే రాజకీయ నాయకుల విగ్రహాలు ఓటర్లపై ప్రభావం చూపకుండా వాటికి ముసుగులు వేస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎంపీడీవో ఎస్ కె వి ప్రసాద్ తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో మండలంలో రాజకీయ వాతావరణం వేడెక్కుతోంది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా రాజకీయ పార్టీలు, నాయకులు, ప్రజలు వ్యవహరించాలని అధికారులు సూచిస్తున్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నంతకాలం నిబంధనలను పర్యవేక్షిస్తూ, ఉల్లంఘనలకు తావులేకుండా చర్యలు కొనసాగించనున్నారు.




## వృధా నీటితో గ్రే వాటర్ ప్లాంట్ నిర్మాణం

**తెనుగుపూడి గురుకులంలో పనులు ప్రారంభం**

**విద్యాలయాన్ని సందర్శించిన రాష్ట్ర పంచాయతీరాజ్ అడిషనల్ కమిషనర్ ఎం. శివప్రసాద్**

**దేవరాపల్లి, అక్టోబర్ 16, జయ జయహే :**

గురుకుల విద్యాలయంలో విద్యార్థులు వినియోగించగా వచ్చే వృధా నీటితో గ్రే వాటర్ ప్లాంట్ (మలిన నీటి పునరుద్ధరణ) నిర్మాణ పనులను పక్కాగా చేపట్టాలని రాష్ట్ర పంచాయితీరాజ్ అడిషనల్ కమిషనర్ ఎం. శివ ప్రసాద్ ఆదేశించారు. దేవరాపల్లి మండలం తెనుగుపూడిలోని డా. బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల విద్యాలయాన్ని శుక్రవారం ఆయన సందర్శించారు. స్థానిక విద్యాలయంలో ఆయన ఆదేశాలతో చేపడుతున్న గ్రే వాటర్ ప్లాంట్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక అధికార్లుకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం రాష్ట్రపంచాయితీరాజ్ అడిషనల్ కమీషనర్ ఎం. శివ ప్రసాద్ మాట్లాడుత స్థానిక గురుకుల విద్యాలయంలో విద్యార్థులు స్నానాలు, బట్టలు ఉతికిన వృధా నీటిని ఫిల్టర్ చేయడానికి రెండు ఫిల్టరేషన్లను చాంబర్లను నిర్మిస్తున్నామన్నారు. శుద్ది చేసిన నీటిని నిల్వ చేసి విద్యాలయ ప్రాంగణంలో నాటిన మొక్కల పెంపకానికి వినియోగించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ విధంగా చేపట్టడంతో విద్యాలయ పరిసరాలు పరిశుభ్రతతో పాటు విద్యార్థుల ఆరోగ్యం, భూగర్భ జలాల పరిరక్షణకు దోహదపడటే దోహదపడుతుందన్నారు. ఐబిజీ రామ్ పథకం నిధులతో ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఆయన వెంట క్లస్టర్ ఏపీడీ బి. శ్రీనివాస్, వీబీ జీ రాంజీ ఏపీవో వై. రుక్మిణీదేవి, ఈఓ వెంకటేష్, ప్లాంటేషన్ సూపర్వైజర్లు శ్రీనివాస్, సురేష్ స్థానిక గురుకులం అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



## అమ్మవారి సన్నిధిలో ఆదిరెడ్డి కుటుంబం

**రాజమహేంద్రవరం: జయ జయహే : అక్టోబర్ 16:**

దసరా శరన్నవరాత్రుల సందర్భంగా రాజమహేంద్రవరంలోని దేవీచౌక్‌లో కొలువైన అమ్మవారిని నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని దంపతులు, తనయుడు ఆదిరెడ్డి జయేష్ నాయుడుతో కలిసిదర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ నిర్వహించి, ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అమ్మవారి ఆశీస్సులు నగర ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు.దసరా పర్వదినాన అమ్మవారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొంటూ, ప్రతి కుటుంబం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. రాజమహేంద్రవరం నగరం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల జీవితాల్లో సుఖశాంతులు, సమృద్ధి వెల్లివిరియాలని కోరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దసరా పండుగ ప్రతి ఒక్కరిలో కొత్త ఆశలు, ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు.

# నిడదవోలులో ఘనంగా సరస్వతీ దేవి పూజా కార్యక్రమం

**చిన్నారుల కోసం ప్రత్యేక పూజలు.. శ్రీ పార్వతీ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు**

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

నిడదవోలు పట్టణంలోని దేవబంధు వారి వీధిలో కొలువై ఉన్న శ్రీ పార్వతీ దేవి అమ్మవారి సన్నిధిలో శ్రీదేవి నవరాత్రుల 12వ వార్షికోత్సవం సందర్భంగా సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ పార్వతీ దేవి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారుల కోసం ప్రత్యేక పూజలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఈ పూజా కార్యక్రమానికి దాతలు గుడ్ల



దుర్గాప్రసాద్, ఆయన సతీమణి శాంతి కుమారి, వారి కుమారులు సహకారం అందించారు. వారి సహకారంతో సరస్వతీ దేవి పూజను ప్రత్యేకంగా నిర్వహించి, చిన్నారులకు అమ్మవారి ఆశీస్సులు అందేలా పూజా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.విద్య, జ్ఞానం, విజ్ఞానానికి ప్రతీక అయిన సరస్వతీ దేవిని ఆరాధించడం ద్వారా పిల్లల్లో విద్య పట్ల ఆసక్తి, మంచి ఆలోచనలు, సత్ప్రవర్తన పెంపొందాలని నిర్వాహకులు ఆకాంక్షించారు. చిన్నారులు విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, వారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని అమ్మవారిని ప్రార్థించారు.శ్రీదేవి నవరాత్రుల 12వ వార్షికోత్సవంలో భాగంగా నిర్వహించిన ఈ పూజా కార్యక్రమం భక్తిమయ వాతావరణంలో కొనసాగింది. భక్తులు, స్థానిక మహిళలు, పెద్దలు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమానికి సహకరించిన దాతలకు శ్రీ పార్వతీ దేవి ఉత్సవ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## సేవకు చిరునామా.. ఎసివై రెడ్డి

**నిస్వార్థ ప్రజాసేవతో నాయకులను తీర్చిదిద్దిన మహనీయుడు**

**రాజమహేంద్రవరం: జయజయహే :**

అక్టోబర్ 16: స్వర్గీయ ఏసీవై రెడ్డి 13వ వర్ధంతిని శుక్రవారం జెండా పంజా రోడ్డులోని మద్దూరు అన్నపూర్ణయ్య పార్కులో మద్దూరు అన్నపూర్ణయ్య సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగానిర్వహించారు.సంస్థ జనరల్ సెక్రటరీ బెజవాడ రంగారావు నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ నాయకులు టి కె .విశ్వేశ్వరరెడ్డి, బాలేపల్లి మురళీధర్, పోలి విజయలక్ష్మి తదితరులుఎసివై రెడ్డి విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, ఎసివై రెడ్డి నిస్వార్థ ప్రజాసేవ, నిజాయితీ, నిబద్ధతకు ప్రతీకగా నిలిచారని కొనియాడారు. కడియం నుంచిరాజమహేంద్రవరానికి వచ్చి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఎందరో నాయకులను తీర్చిదిద్దారని గుర్తుచేశారు. 1987లో మున్సిపల్ చైర్మన్‌గా, డ్రైనేజీ బోర్డు చైర్మన్‌గా ఆయన అందించిన సేవలనుప్రస్తావించారు.కులమతాలకు అతీతంగా పేదలకు అండగా నిలిచిన ఆయన, ఆపదలో ఉన్నవారికి సహాయం అందించడంతోపాటు సుమారు 450 మందికిఉద్యోగావకాశాలు కల్పించడంలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. ప్రచారానికి దూరంగా దానధర్మాలు చేస్తూ, అంచెలు, అక్రమాలకు వ్యతిరేకంగా నిలిచిన ఆయన జీవితం నేటి తరానికిఆదర్శమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోటి కె . విశ్వేశ్వరరెడ్డి, బాలేపల్లి మురళీధర్, బెజవాడ రంగారావు, తాడి సూరిబాబు, పోలి విజయలక్ష్మి, ఫణి కుమార్, పిల్లాడ రామకృష్ణ, ఉప్పాడ కోటారెడ్డి, వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, చింతా షణ్ముఖ రెడ్డి, చింతా శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలకు జిల్లా యంత్రాంగం సిద్ధం

**అనకాపల్లి జయ జయహే**

అనకాపల్లి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం పూర్తిగా సిద్ధమైందని ఎన్నికలు సాజావుగా ప్రశాంతంగా సాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మీడియా సమావేశంలో పేర్కొన్నారు జిల్లాలో జీవీఎంసీ జోన్ 10 పరిధిలోని ఆరు వార్డులో ఎన్నికలు జరగనున్నాయని ఈ వార్డులో మొత్తం 76,950 మంది ఓటర్లు ఓటు వేయనున్నారని జీవీఎంసీ ఆరు వార్డులతోపాటు నర్సీపట్నం ఎలమంచిలి పురపాలక సంఘాలకు కూడా ఎన్నికల నిర్వహించనున్నామని ఈసారి ఓటింగ్ బ్యాలెట్ పత్రాల ద్వారా జరగనున్నట్లు జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు కార్పొరేటర్ అభ్యర్థుల నామినేషన్ల ప్రక్రియ అనకాపల్లి జీవీఎంసీ జోనల్ కార్యాలయంలో ప్రారంభం కానున్నదని ఎన్నికల కోడ్ అమల్లో ఉ న్నందున ప్రచారం బహిరంగ సభలో



ర్యాలీల నిర్వహణకు నిర్వహణకు ముందస్తు అనుమతులు తప్పనిసరి అని కలెక్టర్ స్పష్టం చేయడం జరిగింది . ఎన్నికల సామాగ్రి కూడా పట్టణానికి చేరిందని జీవీఎంసీ పరిధిలో 196 బ్యాలెట్ బాక్సులు ఇంకులు పెన్నులు వంటి సామాగ్రిని రావుగోపాల కళాకేంద్రంలో భద్రపరచడం జరిగిందని జీవీఎంసీ పరిధిలో 89 పోలింగ్ కేంద్రాల్లో 20 రూట్లు ఏర్పాటు చేశామని ప్రొసీడింగ్ అధికారులు అసిస్టెంట్ ప్రొసీడింగ్ అధికారులకు అక్టోబర్ 14 15 తేదీల్లో శిక్షణ ఇవ్వడం జరిగిందని అధికారులు పేర్కొన్నారు జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ఎంపీడీవోలు తాసిల్దారులు పోలీసు అధికారులు సమన్వయంతో స్ట్రాంగ్ రూములను పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు వెంటనే పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించడం జరిగింది పోలింగ్ కేంద్రాలకు వెళ్లే రహదారుల సమస్యలు ఉ ంటే వాటిని గుర్తించి మరమ్మత్తులు చేయించాలని కూడా సూచించారు ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగేలా పోలీస్ యంత్రాంగం సన్నద్ధమైందని జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా జాయింట్ కలెక్టర్ శౌర్యమాన్ పటేల్ జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ పాటు సంబంధిత శాఖల అధికారులు ఈ సమీక్ష సమావేశంలో పాల్గొనడం జరిగింది . ఎన్నికల నియమావళిని అందరూ పాటించాలని ప్రచారంలో నియమాళ్లకు విఘ్నం కలిగించకూడదని అధికారులు రాజకీయ పార్టీలకు అభ్యర్థులకు వారు విజ్ఞప్తి చేయడం జరిగింది . రిజర్వేషన్ నిబంధనలపై ఎన్నికల విధులు నిర్వహించే అధికారులకు పూర్తిగా అవగాహన ఉ ండాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు రిజర్వేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని అనకాపల్లి జిల్లాలో 25 మండలాల పరిధిలో పంచాయతీలు ఎంపీటీసీ సెగ్మెంట్లతో పాటు ఎలమంచిలి నర్సీపట్నం మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహించాల్సి ఉ ందని వారు పేర్కొన్నారు

# జీవీఎంసీ ఎన్నికల బరిలో తొలి అడుగు

### తొలి రోజు వార్డు సభ్యుల స్థానాలకు 66 నామినేషన్లు

### మేయర్ స్థానానికి దాఖలు కాని నామినేషన్..

### గాజువాక జోన్‌లో అత్యధికంగా 26 నామినేషన్స్

**విశాఖపట్నం, అక్టోబర్ 16, జయ జయహే**



గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థ (జీవీఎంసీ) రెండో సాధారణ ఎన్నికలు--2026కు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది. ఎన్నికల్లో మేయర్, వార్డు సభ్యుల స్థానాలకు పోటీ చేయాలనుకుంటున్న అభ్యర్థుల నుంచి అధికారులు నామినేషన్లను స్వీకరించారు. తొలిరోజు మేయర్ స్థానానికి ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. అయితే, వార్డు సభ్యుల స్థానాలకు మాత్రం మొత్తం 66 నామినేషన్లు దాఖలయ్యాయి. దీంతో నగరంలో ఎన్నికల సందడి ప్రారంభమైంది.

**గాజువాక జోన్‌లో అత్యధిక నామినేషన్లు**

తొలిరోజు నామినేషన్ల దాఖలులో గాజువాక జోన్ ముందంజలో నిలిచింది. ఈ జోన్‌లో అత్యధికంగా 26 నామినేషన్లు దాఖలయ్యాయి. సౌత్ జోన్‌లో 11, అగనంపూడి జోన్‌లో 9, నార్త్ జోన్‌లో 7, పెందుర్తి జోన్‌లో 6, ఈస్ట్ జోన్‌లో 4, వెస్ట్ జోన్‌లో 3 నామినేషన్లు నమోదయ్యాయి.

మరోవైపు భీమిలి, మధురవాడ, అనకాపల్లి జోన్లలో తొలిరోజు వార్డు సభ్యుల స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదు. ఆయా జోన్లలో నామినేషన్ల ప్రక్రియ ఇంకా ప్రారంభ దశలోనే ఉండటంతో తదుపరి రోజుల్లో అభ్యర్థుల నుంచి నామినేషన్లు పెరిగే అవకాశం ఉంది.

**మేయర్ స్థానంపై ఆసక్తి**

జీవీఎంసీ ఎన్నికల్లో కీలకమైన మేయర్ స్థానానికి తొలిరోజు నామినేషన్ దాఖలు కాకపోవడం చర్చనీయాంశంగా మారింది. మరోవైపు వార్డు సభ్యుల స్థానాలకు 66 నామినేషన్లు దాఖలు కావడంతో వివిధ డివిజన్లలో పోటీ చేసేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నట్లు స్పష్టమవుతోంది. ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థుల ఎంపిక, టికెట్ల కేటాయింపు, స్థానిక రాజకీయ సమీకరణాలు తదుపరి రోజుల్లో నామినేషన్ల ప్రక్రియపై ప్రభావం చూపే అవకాశం ఉంది.

**జోన్‌ల వారీగా నామినేషన్ల వివరాలు**

గాజువాక జోన్: 26
సౌత్ జోన్: 11
అగనంపూడి జోన్: 9
నార్త్ జోన్: 7
పెందుర్తి జోన్: 6
ఈస్ట్ జోన్: 4
వెస్ట్ జోన్: 3
భీమిలి జోన్: 0
మధురవాడ జోన్: 0
అనకాపల్లి జోన్: 0
మొత్తం వార్డు సభ్యుల నామినేషన్లు: 66

నామినేషన్ల స్వీకరణకు తొలి రోజైన శుక్రవారం నమోదైన వివరాలను సంబంధిత జోనల్ రిటర్నింగ్ అధికారులు వెల్లడించారు. రానున్న రోజుల్లో నామినేషన్ల దాఖలు మరింత ఊపందుకునే అవకాశం ఉండటంతో ఎన్నికల వాతావరణం వేడెక్కనుంది. ముఖ్యంగా ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు రంగంలోకి దిగడంతో జీవీఎంసీ ఎన్నికల పోరు మరింత ఆసక్తికరంగా మారనుంది.



## బీసీలకు 40 శాతానికి పైగా రాజకీయ ప్రాధాన్యత

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 16, జయ జయహే**

శ్రీకాళహస్తి బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 40 శాతానికి పైగా స్థానాలు కేటాయించడం శుభపరిణామమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ఎన్డీయే కూటమి ప్రభుత్వం బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించేందుకు ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు.బీసీలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్న టీడీపీ, ఎన్డీయే కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ శుక్రవారం పలువురు బీసీ నాయకులు ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని కలిసి దుశ్శాలువాతో సత్కరించి, విఘ్నేశ్వరుని దారు శిల్పాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, నాయీ బ్రాహ్మణ సాధికార సమితి తిరుపతి పార్లమెంటు సోషల్ మీడియా కన్వీనర్ కోట చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో 58 కేజీల భారీ లడ్డు అందజేత

**గుంటూరు (జయ జయహే)**

ప్రముఖ వ్యాపారవేత్త బైసాని కిరణ్ కుమార్ శుక్రవారం కన్యకా పరమేశ్వరి అమ్మవారికి 58 కేజీల భారీ లడ్డును అందజేశారు. గత 20 సంవత్సరాలుగా ఈ దేవస్థానంలో నవరాత్రి వేడుకలలో కిరణ్ కుమార్ మూలా నక్షత్రం రోజున 58 కేజీల లడ్డును అందజేస్తున్నారు. ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కోటా శేషగిరి సభ్యులు కండే రాజేష్ కు, బైసాని కిరణ్, వెచ్చా కృష్ణమూర్తి తో కలిసి ఈ లడ్డును అందజేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా బైసాని కిరణ్ మాట్లాడుతూ.. గత రెండు దశాబ్దాలుగా కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో భారీ లడ్డును అందజేయటం వల్ల, భక్తులకు శుభ యోగాలు కల్గుతాయన్నారు. వెచ్చా కృష్ణమూర్తి మాట్లాడుతూ.. నవరాత్రి వేడుకలు నిర్వహణ అద్భుతంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందువతి భావన హర్షవర్ధన్, బైసాని సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

### చెంచు క్రికెట్ క్లబ్ మైదానాన్ని ప్రారంభించిన తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి, అక్టోబర్ 16, జయ జయహే**



తిరుపతి యువత క్రీడలపై ఆసక్తి పెంచుకొని, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని తుడా చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫీషియో సభ్యుడు, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి పిలుపునిచ్చారు.తిరుపతి--చెన్నై జాతీయ రహదారి సమీపంలోని తూకివాకం గ్రామంలో నూతనంగా నిర్మించిన 'చెంచు క్రికెట్ క్లబ్' మైదానాన్ని శుక్రవారం ఉదయం ఆయన రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెరుగుతోందని, గ్రామీణ, పట్టణ ప్రాంతాల పరిసరాల్లో ఆధునిక బాక్స్ క్రికెట్ సదుపాయాలు అందుబాటులోకి రావడం అభినందనీయమని పేర్కొన్నారు.ఉద్యోగులు, విద్యార్థులు తమ బిజీ జీవితంలో రోజూ కొంత సమయాన్ని క్రీడలకు కేటాయించాలని సూచించారు. ఆటలు శారీరక దృఢత్వాన్ని పెంపొందించడంతో పాటు మానసిక ఉల్లాసాన్ని అందిస్తాయని తెలిపారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం, నాయకత్వ లక్షణాలు, సమష్టిగా పనిచేసే తత్వం క్రీడల ద్వారా అలవడతాయని వివరించారు.క్రీడలు యువతను సన్మార్గంలో నడిపిస్తాయని, చెడు వ్యసనాలకు, మొబైల్ గేమింగ్‌కు బానిసలు కాకుండా మైదానాల్లో క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకోవాలని హితవు పలికారు. క్రీడలను జీవితంలో భాగంగా చేసుకొని, క్రమశిక్షణతో ముందుకు సాగుతూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని యువతకు సూచించారు.ఈ కార్యక్రమంలో చెంచు క్రికెట్ క్లబ్ నిర్వాహకులు ఎస్. రవి, కూటమి పార్టీల ముఖ్య నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, క్రీడా ప్రముఖులు, క్రీడాకారులు, యువత తదితరులు పాల్గొన్నారు.




## ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్, లాడ్జీలలో తనిఖీలు

**కాకినాడ (జయ జయహే)**

టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆపరేషన్ త్రిశూల్‌లో భాగంగా ఈగల్ సెల్, కాకినాడ, కాకినాడ టూ టౌన్ పోలీస్ సిబ్బంది మరియు ఆర్టీసీ శాఖ సిబ్బంది సంయుక్తంగా కాకినాడ ఆర్టీసీ బస్టాండ్, లాడ్జీలలో డాగ్ స్క్వాడ్ సహాయంతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ బస్టాండ్ పరిసరాలు, లాడ్జీలలో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులపై తనిఖీలు చేపట్టి, లాడ్జీలలో బస చేస్తున్న వ్యక్తుల వివరాలను పరిశీలించారు. అలాగే అక్కడి ప్రజలతో మాట్లాడి, డ్రగ్స్‌కు సంబంధించిన ఎలాంటి సమాచారం తెలిసినా 1972 నంబర్‌కు ఫోన్ చేసి తెలియజేయాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని అవగాహన కల్పించారు. డ్రగ్స్ అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టడమే లక్ష్యంగా ఈ తనిఖీలు నిర్వహించారు.



## తొట్టంబేడులో బీసీ మహిళలకు ఒక్క స్థానమే!

**తొట్టంబేడు, అక్టోబర్ 16, జయ జయహే**

తొట్టంబేడు మండలంలో సర్పంచ్ రిజర్వేషన్ల కేటాయింపుపై కూటమి నాయకులు అసంతృప్తి వ్యక్తం చేశారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లో బీసీ మహిళలకు ఒక్క స్థానం మాత్రమే కేటాయించడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీకి అనుగుణంగా కేటాయింపులు లేవని పేర్కొన్నారు. బీసీ జనాభా గణనీయంగా ఉన్నప్పటికీ తగిన ప్రాతినిధ్యం కల్పించలేదని, రిజర్వేషన్లను పునఃపరిశీలించి బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా పంచాయతీ అధికారికి వినతిపత్రం అందజేయనున్నట్లు తెలిపారు.



## బీఎన్ కండ్రిగలో టీడీపీ ఎన్నికల కసరత్తు ముమ్మరం

**బుచ్చినాయుడు కండ్రిగ, జయ జయహే**

బుచ్చినాయుడు కండ్రిగ, అక్టోబర్ 16: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో టీడీపీ ఎన్నికల సన్నాహాలను ముమ్మరం చేసింది. సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్ రెడ్డి ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు చెంచు రామానాయుడు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండలంలోని 28 గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులతో పాటు 10 ఎంపీటీసీ స్థానాలు, జడ్పీటీసీ, ఎంపీపీ పదవులకు ఆశావహుల ఎంపికపై చర్చించారు. గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని అభ్యర్థులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఎన్నికల్లో పార్టీ నిర్ణయానికి అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ టీడీపీ మీడియా కోఆర్డినేటర్ కందేరి కార్తీక్ చౌదరి, మాజీ గ్రంథాలయ చైర్మన్ కన్నయ్య నాయుడు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ యాదవ్, క్లస్టర్ ఇన్‌చార్జ్ మునిచంద్ర నాయుడు, పలువురు పార్టీ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి జనసేన నేత గరికపాటి చంద్ర

### మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో చేరిక

**శ్రీకాళహస్తి, అక్టోబర్ 16, జయ జయహే**

శ్రీకాళహస్తి శ్రీకాళహస్తికి చెందిన జనసేన పార్టీ నాయకుడు, కాపునాడు అధ్యక్షుడు గరికపాటి చంద్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సమక్షంలో ఆయన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకొని పార్టీలోకి చేరారు.ఈ సందర్భంగా గరికపాటి చంద్ర చేరికకు సంబంధించిన వివరాలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో చోటుచేసుకున్న ఈ రాజకీయ పరిణామం స్థానిక రాజకీయాల్లో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జీవీఎంసీ
# వార్డు కార్పొరేటర్ అభ్యర్థుల లిస్ట్ విడుదల

**విశాఖపట్నంలోని మద్దిలపాలెంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జీవీఎంసీ వార్డు కార్పొరేటర్ అభ్యర్థుల లిస్ట్ విడుదల చేశారు. చాలా వార్డులకు పార్టీ అధిష్టానం అభ్యర్థులను ఖరారు చేసింది. ఆ జాబితా ఇదే...**

| క్ర.స | నియోజకవర్గం | వార్డు | రిజర్వేషన్ | పేరు | కులం | ఉప కులం |
|---|---|---|---|---|---|---|
| 1 | భీమిలి | 2 | BC (GEN) | అక్కరమాని రాము నాయుడు | బి.సి | యాదవ |
| 2 | భీమిలి | 3 | GEN (WOM) | అక్కరమాని రోహిణి | బి.సి | యాదవ |
| 3 | భీమిలి | 5 | BC (WOM) | దవులపల్లి లక్ష్మి | బి.సి | వాడ బలిజ |
| 4 | భీమిలి | 9 | BC (WOM) | పోతిన లక్ష్మి పరమేశ్వరి | బి.సి | నగరాలు |
| 5 | భీమిలి | 10 | GEN (WOM) | పోతిన ప్రమీల | బి.సి | నగరాలు |
| 6 | విశాఖపట్నం తూర్పు | 12 | GEN (WOM) | ఉమ్మడి స్వాతి దాస్ | బి.సి | తూర్పు కాపు |
| 7 | విశాఖపట్నం తూర్పు | 19 | GEN (WOM) | మొల్లి లక్ష్మి | బి.సి | యాదవ |
| 8 | విశాఖపట్నం తూర్పు | 26 | UN (GEN) | పితల గోవింద్ | బి.సి | యాదవ |
| 9 | విశాఖపట్నం తూర్పు | 28 | GEN (WOM) | కోన శ్రావణి | బి.సి | యాదవ |
| 10 | విశాఖపట్నం తూర్పు | 29 | UN (GEN) | పళ్ళ దుర్గ రావు | బి.సి | యాదవ |
| 11 | విశాఖపట్నం దక్షిణం | 30 | UN (GEN) | సూరకాల వేణు గోపాల్ | బి.సి | జాలరి |
| 12 | విశాఖపట్నం దక్షిణం | 31 | BC (GEN) | పీతల శ్రీను | బి.సి | యాదవ |
| 13 | విశాఖపట్నం దక్షిణం | 32 | SC (W) | దస్మాంతుల సీత | ఎస్.సి | రెల్లి |
| 14 | విశాఖపట్నం దక్షిణం | 33 | SC (G) | చెన్నా ఐ శైలజా | ఎస్.సి | రెల్లి |
| 15 | విశాఖపట్నం దక్షిణం | 34 | BC (GEN) | మహమ్మద్ షకీల్ | బి.సి | ముస్లిం |
| 16 | విశాఖపట్నం దక్షిణం | 35 | UN (GEN) | పెద్దగాడా బాబ్జి | బి.సి | విశ్వబ్రాహ్మిన్ |
| 17 | విశాఖపట్నం దక్షిణం | 36 | BC (WOM) | సనపల రోహిణి | బి.సి | కళింగ |
| 18 | విశాఖపట్నం దక్షిణం | 37 | BC (GEN) | ఆలుపన లక్ష్మి భవాని | బి.సి | రెడ్డీక |
| 19 | విశాఖపట్నం దక్షిణం | 38 | BC (WOM) | కడవల నాగమణి | బి.సి | శెట్టిబలిజ |
| 20 | విశాఖపట్నం దక్షిణం | 41 | BC (WOM) | వాసుపల్లి భారతి | బి.సి | వాడ బలిజ |
| 21 | విశాఖపట్నం దక్షిణం | 42 | BC (WOM) | కోడిగుడ్ల పూర్ణిమ | బి.సి | తూర్పు కాపు |
| 22 | విశాఖపట్నం దక్షిణం | 43 | GEN (WOM) | పిన్నింట్ల రేణుక | ఓ.సి | రెడ్డి |
| 23 | విశాఖపట్నం ఉత్తరం | 46 | BC (WOM) | నున్నల లావణ్య | బి.సి | యాదవ |
| 24 | విశాఖపట్నం ఉత్తరం | 49 | GEN (WOM) | బొడ్డేటి మాధవి కిరణ్ | బి.సి | గవర |
| 25 | విశాఖపట్నం ఉత్తరం | 50 | UN (GEN) | మువ్వల సంతోష్ కుమార్ | బి.సి | యాదవ |
| 26 | విశాఖపట్నం ఉత్తరం | 52 | GEN (WOM) | సాడి పద్మా రెడ్డి | ఓ.సి | రెడ్డి |
| 27 | విశాఖపట్నం ఉత్తరం | 53 | GEN (WOM) | రాజ కుమారి | ఓ.సి | కాపు |
| 28 | విశాఖపట్నం ఉత్తరం | 55 | BC (WOM) | సేనాపతి ఈశ్వరమ్మ | బి.సి | తూర్పు కాపు |
| 29 | విశాఖపట్నం ఉత్తరం | 56 | SC (W) | కటుమురి సరళ దేవి | ఎస్.సి | మాదిగ |
| 30 | విశాఖపట్నం ఉత్తరం | 57 | SC (W) | కే వి ఎన్ శశికల | ఎస్.సి | మాల |
| 31 | విశాఖపట్నం ఉత్తరం | 58 | BC (GEN) | బొడ్డేటి అనురాధ | బి.సి | గవర |
| 32 | విశాఖపట్నం ఉత్తరం | 59 | BC (WOM) | అల్లు వెంకట సత్య శ్రీ | బి.సి | వెలమ |
| 33 | విశాఖపట్నం ఉత్తరం | 61 | GEN (WOM) | మెట్ట దమయంతి | బి.సి | కళింగ |
| 34 | విశాఖపట్నం ఉత్తరం | 62 | BC (GEN) | పర్వీన్ | బి.సి | ముస్లిం |
| 35 | విశాఖపట్నం ఉత్తరం | 63 | GEN (WOM) | గుజ్జు శ్రీదేవి | బి.సి | రెడ్డీక |
| 36 | విశాఖపట్నం ఉత్తరం | 64 | SC (G) | రెయ్యి వెంకట రమణ | ఎస్.సి | మాల |
| 37 | విశాఖపట్నం ఉత్తరం | 65 | GEN (WOM) | షైక్ జహిరున్నీస | బి.సి | ముస్లిం |
| 38 | విశాఖపట్నం పశ్చిమం | 66 | BC (WOM) | సర్వసిద్ధి సాయి లతా | బి.సి | యాదవ |
| 39 | విశాఖపట్నం పశ్చిమం | 68 | UN (GEN) | జియ్యాని శ్రీధర్ | బి.సి | తూర్పు కాపు |
| 40 | విశాఖపట్నం పశ్చిమం | 69 | UN (GEN) | నిమి కృష్ణ మూర్తి యాదవ్ | బి.సి | యాదవ |
| 41 | విశాఖపట్నం పశ్చిమం | 70 | SC (W) | చెంగళ హరిత హరినాధ్ | ఎస్.సి | మాదిగ |
| 42 | విశాఖపట్నం పశ్చిమం | 71 | GEN (WOM) | అల్లా భాగ్య లక్ష్మి | బి.సి | గవర |
| 43 | విశాఖపట్నం పశ్చిమం | 72 | BC (GEN) | కంపర సత్యనారాయణ | బి.సి | తూర్పు కాపు |
| 44 | విశాఖపట్నం పశ్చిమం | 73 | BC (GEN) | దొడ్డి కిరణ్ | బి.సి | గవర |
| 45 | విశాఖపట్నం పశ్చిమం | 75 | GEN (WOM) | గుండాపు భార్గవి | బి.సి | తూర్పు కాపు |
| 46 | విశాఖపట్నం పశ్చిమం | 77 | GEN (WOM) | భీశెట్టి ధన లక్ష్మి | బి.సి | తూర్పు కాపు |
| 47 | విశాఖపట్నం పశ్చిమం | 78 | BC (WOM) | పిలా మాధవి | బి.సి | గవర |
| 48 | విశాఖపట్నం పశ్చిమం | 80 | BC (GEN) | ముగ్గి సూర్యనారాయణ | బి.సి | వాడ బలిజ |
| 49 | విశాఖపట్నం పశ్చిమం | 81 | BC (GEN) | రేవళ్ల సత్యనారాయణ | బి.సి | తూర్పు కాపు |
| 50 | విశాఖపట్నం పశ్చిమం | 82 | GEN (WOM) | గులిగిందల లావణ్య | బి.సి | రజక |
| 51 | గాజువాక | 83 | BC (GEN) | పళ్ళ సురేష్ కుమార్ | బి.సి | యాదవ |
| 52 | గాజువాక | 84 | GEN (WOM) | గుడివాడ వెంకట సాయి అనుష్ | ఓ.సి | కాపు |
| 53 | గాజువాక | 85 | GEN (WOM) | వరదాడ భవాని | బి.సి | అగ్నికుల క్షత్రియ |
| 54 | గాజువాక | 86 | UN (GEN) | బోగాది సన్యాసి రావు | బి.సి | తూర్పు కాపు |
| 55 | గాజువాక | 87 | BC (GEN) | ఉరుకుటి రామ చంద్ర రావు | బి.సి | యాదవ |
| 56 | గాజువాక | 90 | BC (GEN) | మహమ్మద్ ఇమ్రాన్ | బి.సి | ముస్లిం |
| 57 | గాజువాక | 92 | GEN (WOM) | గొందెశి శ్రీ దేవి | ఓ.సి | రెడ్డి |
| 58 | గాజువాక | 93 | BC (GEN) | గొందెసి పద్మా శ్రీనివాస్ రెడ్డి | బి.సి | రెడ్డీక |
| 59 | గాజువాక | 94 | BC (WOM) | ధర్మాల రాధిక | బి.సి | రెడ్డీక |
| 60 | గాజువాక | 96 | UN (GEN) | మంత్రి శంకర్ నారాయణ రావు | బి.సి | శిష్ట కరణం |
| 61 | గాజువాక | 98 | UN (GEN) | భూపతిరాజు సుజాత | ఓ.సి | క్షత్రియు |
| 62 | గాజువాక | 99 | UN (GEN) | కోమటి శ్రీనువాస్ రావు | బి.సి | యాదవ |
| 63 | గాజువాక | 101 | UN (GEN) | బొడ్డ సన్యాసి రావు | బి.సి | కళింగ |
| 64 | గాజువాక | 102 | BC (GEN) | బోర సోము నాయుడు | బి.సి | యాదవ |
| 65 | పెందుర్తి | 104 | UN (GEN) | మద్ది శ్రీనివాసరావు | బి.సి | రెడ్డీక |
| 66 | అనకాపల్లి | 107 | BC (WOM) | పన్నీరు వెంకట లక్ష్మి | బి.సి | తూర్పు కాపు |
| 67 | అనకాపల్లి | 108 | BC (WOM) | బొడ్డెడ సరోజిని | బి.సి | గవర |
| 68 | అనకాపల్లి | 109 | BC (WOM) | కర్రి లలిత | బి.సి | గవర |
| 69 | అనకాపల్లి | 110 | GEN (WOM) | ఉగ్గిన జోష్న పద్మజ | బి.సి | తూర్పు కాపు |
| 70 | అనకాపల్లి | 111 | BC (WOM) | దళయ్ నదియా | బి.సి | తూర్పు కాపు |
| 71 | అనకాపల్లి | 112 | GEN (WOM) | జాజుల ప్రసన్న | బి.సి | తూర్పు కాపు |
| 72 | పెందుర్తి | 113 | BC (GEN) | గండిరెడ్డి కనక మహాలక్ష్మి నాయుడు | బి.సి | తూర్పు కాపు |
| 73 | పెందుర్తి | 117 | BC (GEN) | పీతల విష్ణుమూర్తి | బి.సి | యాదవ |
| 74 | పెందుర్తి | 118 | GEN (WOM) | తామరాల వెంకట లక్ష్మి | బి.సి | తూర్పు కాపు |



## వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల
# తొలి జాబితా

**ఏడుగురు మేయర్ అభ్యర్థులు ప్రకటన**

**20 మున్సిపాలిటీలకు కూడా ప్రకటన**

**జయ జయహే**

విజయనగరం మేయర్ అభ్యర్థిగా కోలగట్ల శ్రావణి, విశాఖపట్నం మేయర్ అభ్యర్థిగా వరుదు కల్యాణి, ఏలూరు మేయర్ అభ్యర్థిగా గంటా మోహన్‌రావు (జీఎంఆర్), మచిలీపట్నం మేయర్ అభ్యర్థిగా లంకా జ్యోతి, ఒంగోలు మేయర్ అభ్యర్థిగా కుప్పం ప్రసాద్, నెల్లూరు మేయర్ అభ్యర్థిగా ఆనం విజయ్‌కుమార్‌రెడ్డి, కడప మేయర్ అభ్యర్థిగా బండి దీప్తిరెడ్డిలను ప్రకటించారు. మిగిలిన కార్పొరేషన్లకు సంబంధించి మేయర్ అభ్యర్థుల జాబితాను నేడు ప్రకటించే అవకాశం ఉంది అంటున్నారు.

**వైఎస్సార్‌సీపీ ప్రకటించిన మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థుల వివరాలు ఇలా ఉన్నాయి..**

ఇచ్ఛాపురం- రాజ్యలక్ష్మి
పలాస- తలసు శ్రీపద్మ
నర్సీపట్నం- చింతకాయల అనిత
యలమంచిలి- బి.తులసి
తుని- పిట్ల రామతులసి
కొవ్వూరు- మన్నె పద్మ
రామచంద్రాపురం- నాగేశ్వరరావు
కొండపల్లి- నల్లమోతు తేజస్వీ
తెనాలి-మద్దాలి శేషాచలం
చీరాల-డాక్టర్ ఇస్త్రార్ల శెర్లి
మదనపల్లె-జింక చలపతి
బద్వేల్- రాచపూడి వెంకట సాయి కృష్ణ
ప్రొద్దుటూరు- పొర్రెడ్డి నరసింహారెడ్డి
పులివెందుల- వైఎస్ ప్రమీలమ్మ
నగర పంచాయతీ అభ్యర్థులు
ఏలేశ్వరం- జి ఆశాలత
ఉయ్యూరు- పైడిముక్కల దివ్య
గురజాల-పోలు వీరారెడ్డి
కనిగిరి- పులి శాంతిరెడ్డి
బుచ్చిరెడ్డి పాలెం- షేక్ షకీలా బేగం
కమలాపురం- ఎం కవిత



మరోవైపు నేడు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఉదయం 11 గంటలకు మొదలైంది. రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల షెడ్యూల్‌తో పాటు ఎన్నికల నోటిఫికేషన్ కూడా జారీ చేసిన సంగతి తెలిసిందే. 18వ తేదీ సా 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతుంది.. అక్టోబర్ 28న పోలింగ్ నిర్వహించనున్నారు. మరోవైపు విజయనగరం కార్పొరేషన్ పోలింగ్ తేదీ మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈనెల 27న ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవమైన పైడితల్లమ్మ సిరిమానోత్సవం జరగనుండంతో విజయనగరం మున్సిపల్ కార్పొరేషన్ పోలింగ్ తేదీని ఈనెల 28 నుంచి 29కి మార్చాలని విజయనగరం జిల్లా కలెక్టర్ రామసుందర్‌రెడ్డి రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లేఖ రాశారు. ఉత్సవం రోజున పోలీసులు, ఇతర అధికారులు ఉత్సవ విధుల్లో ఉంటారని గుర్తు చేశారు. కాబట్టి ఎన్నికల విధులపై ఈ ప్రభావం పడుతుందన్నారు. త్వరలోనే విజయనగరం కార్పొరేషన్ పోలింగ్ తేదీపై ఒక నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది అంటున్నారు.

## డీలిమిటేషన్ ప్రతిపాదనలపై....
# అఖిలపక్షం ఏర్పాటు చేయండి

## ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ



కొత్త డీలిమిటేషన్ ప్రతిపాదనలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. కొత్త బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టే ముందు అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల అభిప్రాయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరిపై ఖర్గే తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గతంలో చేసిన విధంగా రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటులో బలవంతంగా ఆమోదింపజేసుకునే ప్రయత్నం మరోసారి చేయొద్దని ప్రధానిని కోరారు. ఆగస్టు 13న వర్షాకాల సమావేశాలను నిరవధికంగా వాయిదా వేసి ఇప్పటికే 64 రోజులు గడిచినా, పార్లమెంట్ ఉభయ సభలను ఇంకా వాయిదా వేయలేదని లేఖలో పేర్కొన్నారు. రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం కోసం ప్రభుత్వం పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయనుందని వార్తలు వెలువడిన నేపథ్యంలో ఖర్గే లేఖ రాసినట్లు తెలుస్తోంది. నెలాఖరులో బిల్లులు పెట్టే అవకాశం ఇదిలా ఉండగా, ఈ నెలాఖరులో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉన్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లుల ఆమోదం కోసం ఈ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై అనేక వార్తలు వెలువడుతున్నా, అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అటు నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ సవరణ బిల్లులను వర్షాకాల సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావించింది. అయితే, నీట్ పరీక్షా పత్రాల లీకేజీ వివాదం, సీజేపీ ఆందోళనల వల్ల కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సి రావడంతో ఈ ప్రతిపాదనను తాత్కాలికంగా వాయిదా వేసింది. ఇప్పుడు ప్రత్యేక సమావేశాల్లో బిల్లులను ఆమోదించుకోవాలని భావిస్తోంది. అయితే, సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతోన్న వేళ ఈ బిల్లులు చర్చకు వస్తుండటం ప్రాధాన్యం సంతరించుకుంది. వాస్తవానికి ఒక రాజ్యాంగ సవరణకు పార్లమెంటులో ప్రత్యేక మెజారిటీ అవసరం ఉంటుంది. లోక్‌సభలో ఎన్డీఏ కూటమికి మెజారిటీ ఉన్నప్పటికీ, రాజ్యాంగ సవరణకు అవసరమైన మూడింట రెండు వంతుల సంఖ్యాబలం (సుమారు 360 సీట్లు) వారికి లేదు. తృణమూల్ కాంగ్రెస్‌కు చెందిన 20మంది ఎంపీలు, శివసేన (యూబీటీ)కి చెందిన ఆరుగురు ఎంపీలు అధికార పక్షంలో చేరడంతో ప్రభుత్వ బలం కాస్త పెరిగింది. ఈ బిల్లులకు మరింత మద్దతు కూడగట్టేందుకు కేంద్ర ప్రభుత్వం డీఎంకే సహా పలు చిన్న పార్టీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది.

For a pure tomorrow.. జయహే

# గోనెసంచిలో మృతదేహం..

(ప్రతాప్)




సముద్రపు అలలకు కొట్టుకొచ్చిన ఓ గోనెసంచి.. అందులో చేతులూ కాళ్లూ కట్టేసిన స్థితిలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం! హంతకులు ఆధారాలు లేకుండా చేసినా, మృతుడి చేతిపై ఉన్న రెండు పచ్చబొట్లు మాత్రం వారి రహస్యాన్ని బయటపెట్టాయి. పదిహేను రోజులపాటు సాగిన దర్యాప్తులో ఆరుగురు అనుమానితులు పట్టుబడ్డారు. ముంబైలోని వెర్సోవా సముద్రతీరంలో వెలుగుచూసిన ఈ హత్యోదంతం సంచలనం సృష్టించింది.

అక్టోబర్ 1న ఉదయం 8.45 గంటల సమయంలో అంధేరీ పశ్చిమ ప్రాంతంలోని దేవాచివాడీ సముద్రతీరంలో గోనెసంచిలో మృతదేహం కనిపించింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని సంచిని పరిశీలించారు. మృతదేహం కొంత కుళ్లిపోయి ఉంది. చేతులు, కాళ్లు కట్టేసి ఉండటం, మెడపై గాయాలు కనిపించడంతో హత్య జరిగిందని అనుమానించారు. మృతదేహాన్ని కూపర్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. హత్య కేసు నమోదు చేసిన పోలీసులకు మొదట ఎదురైన సవాలు మృతుడి గుర్తింపే.

అయితే మృతుడి కుడిచేతిపై కనిపించిన 'ఓం', 'బసంత్‌లాల్' అనే పచ్చబొట్లు దర్యాప్తునకు కీలక ఆధారాలయ్యాయి. పోలీసులు వాటి వివరాలను సేకరించి, అదృశ్యమైన వ్యక్తుల సమాచారంతో సరిపోల్చారు. ప్రత్యేకంగా ఆరు దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేశారు. చివరకు మృతుడిని మలాడ్ పశ్చిమ ప్రాంతానికి చెందిన బసంత్‌లాల్ సుఖ్‌దేవ్ కోరీగా గుర్తించారు.




బసంత్‌లాల్ స్థానికంగా సంతోష్ మిశ్రా నిర్వహిస్తున్న కూరగాయల వ్యాపారంలో పనిచేసేవాడని తేలింది. పోలీసులు మిశ్రాను ప్రశ్నించేందుకు వెళ్లగా అతడు కుటుంబంతో సహా కనిపించకుండా పోయాడు. దుకాణంలోని మరికొందరు సిబ్బంది కూడా నగరం విడిచివెళ్లినట్లు తెలిసింది. దీంతో అనుమానాలు బలపడ్డాయి. సాంకేతిక ఆధారాలు, సమాచార వనరుల సహాయంతో పోలీసులు వారి ఆచూకీ కోసం గాలింపు ముమ్మరం చేశారు.

దర్యాప్తులో బసంత్‌లాల్‌కు జుగరాజ్ యాదవ్‌తో గతంలో గొడవ జరిగినట్లు వెల్లడైంది. ఆ పాత కక్ష నేపథ్యంలోనే అతడిపై దాడి జరిగినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. తలపై బలంగా కొట్టడంతో బసంత్‌లాల్ మరణించాడని, అనంతరం మృతదేహాన్ని గోనెసంచిలో కుక్కి సముద్రంలో పడేసి ఆధారాలు నాశనం చేయడానికి ప్రయత్నించారని దర్యాప్తులో వెల్లడైంది.

నిందితుల కోసం ఉత్తరప్రదేశ్‌కు వెళ్లిన పోలీసు బృందాలు అక్టోబర్ 7న జుగరాజ్ రామ్‌నాథ్ యాదవ్ (59)ను అరెస్టు చేశాయి. ముంబై క్రైమ్ బ్రాంచ్ యూనిట్-9 అధికారులు అక్టోబర్ 13న సంతోష్ మిశ్రా (65), శివమ్ మిశ్రా (27), మీరా మిశ్రా (56), అంజు మిశ్రా (34), వందన మిశ్రా (29)లను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారు. మొత్తం ఆరుగురు అరెస్టయ్యారు.

హత్యకు దారితీసిన పరిస్థితులు, ఒక్కొక్కరి పాత్రపై దర్యాప్తు కొనసాగుతోంది. నిందితులపై హత్య, ఆధారాల ధ్వంసానికి సంబంధించిన నిబంధనల కింద కేసు నమోదైంది.

సముద్రపు అలలు మృతదేహాన్ని ఒడ్డుకు చేర్చాయి.. చేతిపై చెరిగిపోని పచ్చబొట్లు మృతుడికి గుర్తింపునిచ్చాయి. హంతకులు చెరిపేయాలనుకున్న రహస్యాన్ని చివరకు అవే బయటపెట్టాయి!



## దేవరాపల్లి ఎంపీటీసీ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు

- జడ్పిటిసి బీసీ మహిళ, ఎంపీపీ జనరల్

- ఎన్నికలకు సిద్ధమవుతున్న రాజకీయ పార్టీలు

దేవరాపల్లి, అక్టోబర్ 16, జయ జయహే

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఎంపీటీసీ స్థానాలకు ఇప్పటికే రిజర్వేషన్లను ఖరారు చేయడంతో అభ్యర్థుల ఎంపికపై ప్రధాన రాజకీయ పార్టీలు దృష్టి సారించాయి. పోటీ రసవ త్తరంగా ఉండటంతో బలమైన అభ్యర్థులను నిల బెట్టేందుకు ఇటు వైఎస్సార్సీపీ, అటు కూటమి పార్టీలు గట్టిగా కసరత్తు చేస్తున్నాయి. ఈ నేపథ్యం లోనే ప్రస్తుత రాజకీయ సమీకరణాలకు అనుగుణంగా అభ్యర్థులను బరిలో నిలిపేందుకు బిజీబిజీగా చర్చలు సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా దేవరాపల్లి మండల జెడ్పీటీసీ స్థానాన్ని బీసీ మహిళకు, ఎంపీపీ స్థానాన్ని జనరల్ కు కేటాయించారు. దేవరాపల్లి మండలంలోని రైవాడ, వేచలం, పెదనందిపల్లి, దేవరాపల్లి-1, ఎం. అలమండ ఎంపీ టీసీ స్థానాలు జనరల్ మహిళకు, ఎ. కొత్తపల్లి, వాకపల్లి, మామిడిపల్లి బీసీ మహిళకు ఖరారు చేశారు. మారేపల్లి, కొత్తపెంట, ముషిడిపల్లి బీసీ జనరల్ కు, కాశీపురం, కలిగొట్ల, చింతలపూడి, తెనుగుపూడి స్థానాలను జనరల్ కు కేటాయించారు. దేవరాపల్లి-2 ఎస్సీ జనరల్ , గరిశింగి స్థానాన్ని ఎస్టీ జనరల్ కు కేటాయించారు.



## సామూహిక అక్షరాభ్యాసాలు

బుచ్చయ్యపేట జయ జయహే

మండలంలోని సీతయ్యపేట గ్రామంలో దసరా శరన్నరాత్రులు మహోత్సవాలులో భాగంగా శుక్రవారం అమ్మవారిని సరస్వతీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పిల్లలకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. అనంతరం శ్రీ చక్ర అర్చన, దేవి త్రివరాత్రి వ్రతము,పంచామృతాభిషేకము మూలా నక్షత్రం సరస్వతి దేవి పూజలు నిర్వహించారు.

# ఎన్నికలకు సిద్ధం.. మీరే సిద్ధమా!

## 42 డివిజన్లలో అభ్యర్థులు రెడీ.. మేయర్ పదవికి 10 మంది ఆశావహులు

రాజమహేంద్రవరం: జయ జయహే :అక్టోబర్ 16




రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా పోటీకి సిద్ధంగా ఉన్నామని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు స్పష్టం చేశారు. ఎన్నికలు నిర్వహించే సత్తా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసుకు ఉందా అని సవాల్ విసిరారు. ఎన్నికల నిర్వహణలో ప్రభుత్వం జాప్యం చేస్తోందని, సుప్రీంకోర్టు ఆదేశాల అనంతరం కూడా తీరు మారలేదని విమర్శించారు. శుక్రవారం రాజమండ్రి ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వైసీపీ మున్సిపల్ వింగ్ అధ్యక్షుడు మజ్జి అప్పారావు, ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి కాటం రజనీకాంత్, మాజీ ఫ్లోర్ లీడర్ పోలు విజయలక్ష్మి, దాసి వెంకట్రావు మాట్లాడారు.వైసిపి తరపున 42 డివిజన్లలో కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు అభ్యర్థులు సిద్ధంగా ఉన్నారని, మేయర్ పదవికి 10 మంది ఆశావహులు ఉన్నారని నాయకులు తెలిపారు. గత ఎన్నికల్లో వచ్చిన మెజారిటీ గురించి గొప్పలు చెప్పుకోవడం కాదని, ఇప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాభిప్రాయం ఏమిటో తెలిపోతుందని అన్నారు. నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని పేర్కొన్నారు.మాజీ ఎంపి మార్గాని భరత్ రామ్ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులకే మళ్లీ శంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శించారు. మోరంపూడి ఫ్లైఓవర్, గ్లో గార్డెన్, రివర్ ఫ్రంట్, కంబాలచెరువు పార్కు అభివృద్ధి, పూలే--అంబేద్కర్ భవనం, క్వారీ జంక్షన్‌లో పార్లమెంట్ నమూనా వంటి పనులు భరత్ రామ్ ఆధ్వర్యంలో జరిగాయని పేర్కొన్నారు. తమ వద్ద అభివృద్ధి పనులకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయని, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు.భరత్ రామ్ నిధులతో అభివృద్ధి చేసిన ప్రాంతాల్లో 20 శిలాఫలకాలు మాయమయ్యాయని, వాటి స్థానంలో కూటమి నాయకులు కొత్త శిలాఫలకాలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. నగరంలో రహదారులను తవ్వి వదిలేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. వాసిరెడ్డి బాబీ శిలాఫలకాలు పగులగొట్టడం, అపార్ట్‌మెంట్ యజమానులపై దాడులకు పాల్పడుతున్నారంటూ ఆరోపణలు చేశారు.వైసిపి ప్రభుత్వ హయాంలో మల్టీపర్పస్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.28 కోట్లు విడుదల చేశారని, అప్పటి పర్యాటక శాఖ మంత్రి ఆర్.కె. రోజా శంకుస్థాపన చేశారని నాయకులు తెలిపారు. అదే ప్రాంతంలో ఎరీనా-1, ఎరీనా-2 పేర్లతో మళ్లీ శంకుస్థాపనలు చేయడాన్ని ఖండించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ నగరంలో కూటమి నాయకుల ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు తొలగించకపోవడంపై ప్రశ్నించారు. ఎన్నికల నిబంధనలను పారదర్శకంగా అమలు చేసి, కార్పొరేషన్ ఎన్నికలు వెంటనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.మాజీ ఎమ్మెల్యే రౌతు సూర్యప్రకాశరావు, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, జక్కంపూడి విజయలక్ష్మి, చెల్లుబోయిన వేణు, శ్రీఘాకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం నాయకత్వంలో పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేసి ఎన్నికల్లో విజయం సాధిస్తాయని తెలిపారు.సమావేశంలో వైసిపి నాయకులు కానుబోయిన సాగర్, తిరగటి దుర్గ, ముప్పన శ్రీను, గుడాల జాన్సన్, అనంతలక్ష్మి, సోడదాసి సుందర్ సింగ్, కొమ్మెజు దుర్గారావు, గణపతి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# స్థానిక ఎన్నికల్లో ఆర్పీసీకి 'గ్యాస్ సిలిండర్' గుర్తు

## రాష్ట్రవ్యాప్తంగా ఒకే గుర్తుతో పోటీకి సన్నాహాలు

ఆంధ్రప్రదేశ్, అక్టోబర్ 16:



ఆంధ్రప్రదేశ్‌లో 2026లో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ (ఆర్పీసీ) పార్టీకి 'గ్యాస్ సిలిండర్' ఎన్నికల గుర్తు కేటాయించినట్లు పార్టీ ఆంధ్రప్రదేశ్--తెలంగాణ శాఖల ఇన్‌చార్జి పంగులూరి బుచ్చిబాబు వెల్లడించారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసినట్లు పార్టీ అధినేత మేడా శ్రీనివాస్ పార్టీ శ్రేణులకు తెలియజేశారని ఆయన తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆర్పీసీ తరఫున అభ్యర్థులను బరిలోకి దించేందుకు పార్టీ సన్నాహాలు చేస్తోందని బుచ్చిబాబు పేర్కొన్నారు. ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.గ్యాస్ సిలిండర్ గుర్తు కేటాయింపుతోరాష్ట్ర వ్యాప్తంగా ఒకే ఎన్నికల గుర్తుపై పోటీ చేసే అవకాశం లభించిందని ఆయన వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే ఆశావహులు పార్టీ నాయకత్వాన్ని సంప్రదించి ఎన్నికలకు సిద్ధం కావాలని కోరారు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com